జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

**కావలెను**
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి**
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 339 విశాఖపట్నం | ఆదివారం 06 ఆగష్టు 2023 | 8 పేజీలు | వెల : 5.00

# చంద్రుని కక్ష్యలోకి వ్యోమనౌక

## చంద్రయాన్ - 3 ప్రయోగంలో కీలక ఘట్టం..




నెల్లూరు: చంద్రుడి దక్షిణ ధ్రువంపై పరిశోధనల కోసం చంద్రయాన్ – 3 ప్రయోగాన్ని ఇస్రో చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే ఈ ప్రయోగం కీలక ఘట్టానికి చేరుకుంది. ప్రస్తుతం భూమి చుట్టూ పలుమార్లు తిరిగిన చంద్రయాన్ – 3 ఎట్టకేలకు విజయవంతంగా చంద్రుని కక్ష్యలోకి ప్రవేశించింది. ఈ విషయాన్ని ఇస్రో శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఇక వివరాల్లోకి వెళ్తే జులై 14న ప్రయోగించిన చంద్రయాన్ – 3 చంద్రుని దిశగా దూసుకెళ్తోంది. ఇప్పటికే చంద్రయాన్ – 3 భూమి చుట్టు కక్షలను విజయవంతగా పూర్తి చేసుకున్న అనంతరం చంద్రుని కక్ష్యలోకి ప్రవేశించింది. అయితే చంద్రుని వైపు వెళ్తున్న ఈ వ్యోమనౌక ఇప్పటికే ముడింట రెండు వంతుల ప్రయాణాన్ని పూర్తిచేసుకున్నట్లు శుక్రవారం రోజున ఇస్రో శాస్త్రవేత్తలు చెప్పారు. మరో ముఖ్య విషయం ఏంటంటే ఆగస్టు 23వ తేదిన చంద్రునిపై ఈ ల్యాండర్ అడుగుపెట్టనుంది. ప్రస్తుతం ఈ వ్యోమనౌక పనితీరు బాగానే ఉందని ఇస్రో శాస్త్రవేత్తలు చెబుతున్నారు. చంద్రుని కక్ష్యలోకి వెళ్లిన తర్వాత.. ఆ కక్ష్యలో తిరుగుతుందని.. ఈ నెల 23న చంద్రునిపైనా దీన్ని ల్యాండ్ చేస్తామని పేర్కొన్నారు. అయితే చంద్రునిపై దిగే సమయంలో ఈ విక్రమ్ ల్యాండర్ తన సొంతంగానే నిర్ణయాలను తీసుకుంటుందని ఇస్రో తెలిపింది. వాస్తవానికి చంద్రయాన్ –2 లోని విక్రమ్ ల్యాండర్‌కు అలాగే చంద్రయాన్ – 3 లోని విక్రమ్ ల్యాండర్‌కు ఇదే ప్రధానమైన తేడా అని చెప్పింది. గతంలో చంద్రయాన్ – 2 విఫలమైన సంగతి అందరికీ తెలిసిందే. ఆ మిషన్ చంద్రునిపై ల్యాండింగ్ అయ్యే సమయంలో చంద్రుని ఉపరితలాన్ని బలంగా ఢీకొంది. దీంతో చివరికి ఆ విక్రమ్ ల్యాండర్‌లో ఉన్న వ్యవస్థలు పనిచేయకుండా పోయాయి. అయితే ఇప్పుడు మాత్రం ల్యాండర్‌ను మెరుగ్గా అభివృద్ధి చేసి జాబిల్లి పైకి పంపింది ఇస్రో.



## 370 ఆర్టికల్ రద్దుకు నాలుగేళ్లు..

### అమర్ నాథ్ యాత్రను నిలిపివేసిన అధికారులు

ఢిల్లీ: అమర్ నాథ్ యాత్రను అధికారులు నేడు నిలిపివేశారు. జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తోన్న ఆర్టికల్ 370ని రద్దు చేసి నేటికి నాలుగేళ్లు పూర్తైన సందర్భంగా ముందు జాగ్రత్త చర్యగా యాత్రను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు జమ్మూ కశ్మీర్ ప్రాంతంలో అధికారులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే శనివారం జమ్మూ బేస్ క్యాంప్ నుంచి అమర్ నాథ్ యాత్రను నిలిపివేశారు. ఆ ప్రాంతం నుంచి యాత్రకు వెళ్లేందుకు ఎవరినీ అనుమతించట్లేదు. అధికారుల చర్యతో వందలాది మంది యాత్రికులు క్యాంపులకే పరిమితమయ్యారు. జమ్మూ కశ్మీర్ కు ప్రత్యేక హోదా కల్పించే రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 ని 2019 ఆగస్టు 5న కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన విషయం తెలిసిందే. అనంతరం జమ్మూ-కశ్మీర్ ను రెండు కేంద్రపాలిత (జమ్మూ-కశ్మీర్, లడఖ్) ప్రాంతాలుగా ప్రకటించింది.

## నాగపూర్ డివిజన్‌లో...

## 15 స్టేషన్లకు మోదీ శంకుస్థాపన

ముంబై: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాగపూర్ డివిజన్‌లోని 15 స్టేషన్లకు ఆదివారం మధ్యాహ్నం 11 గంటలకు శంకుస్థాపన చేయనున్నారు. అమృత్ భారత్ స్టేషన్లుగా వీటిని తీర్చిదిద్దనున్నారు. ఇదొక అపూరుప సందర్భమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ఒక ట్వీట్‌లో తెలిపారు. రూ.372 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయనున్న 15 స్టేషన్లలో బలార్షా, బెటుల, చంద్రపూర్, సేవాగ్రామ్, పుల్‌గావ్, ధర్మన్‌గావ్, అమ్లా, నారేర్, కటోల్, పాందుర్నా, జున్నర్‌దేవ్, హింగన్‌ఘాట్, ముల్టాయ్, ఘోరడోంగ్రి, గోధాని ఉన్నాయని చెప్పారు. అమృత్ భారత్ స్కీమ్ ద్వారా ఈ స్టేషన్లలో సౌకర్యాలు మెరుగుపరచనున్నారని, వెయిటింగ్ హాల్స్, వైఫై, స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించే దుకాణాలు వంటివి ఇందులో ఉంటాయని గడ్కరి తెలిపారు.



మౌలిక వసతులు, కనెక్టివిటీ ద్వారా వైబ్రంట్ నాగపూర్ రూపకల్పనకు రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ తీసుకుంటున్న చొరవను ఆయన ప్రశంసించారు. కాగా, 15 స్టేషన్లకు శంకుస్థాపన చేయడంతో పాటు, 508 రైల్వే ప్రాజెక్టుల పునరావృద్ధికి కూడా ప్రధాని మోదీ ఆదివారంనాడు శంకుస్థాపన చేయనున్నట్టు రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ తెలిపారు. భారత రైల్వేల్లో సమూల మార్పులు తీసుకురావాలనే మోదీ విజన్ ప్రశంసనీయమని అన్నారు.

## టీటీడీ ఛైర్మన్‌గా భూమన కరుణాకర్ రెడ్డి



అమరావతి: తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి నూతన ఛైర్మన్‌గా భూమన కరుణాకర్‌రెడ్డి నియమితులయ్యారు. ప్రస్తుతం ఛైర్మన్‌గా ఉన్నటువంటి వైవీ సుబ్బారెడ్డి పదవీకాలం మరో వారం రోజుల్లో ముగియనుండటంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సుబ్బారెడ్డి స్థానంలో భూమన కరుణాకర్‌రెడ్డి పేరును ఖరారు చేశారు. అయితే టీటీడీ ఛైర్మన్ పదవి రేసులో మొదట్నుంచి ముగ్గురు పేర్లు గట్టిగా వినిపించినప్పటికి చివరకు కీలక పదవి భూమన కరుణాకర్‌రెడ్డిని వరించింది. భూమన గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో టీటీడీ ఛైర్మన్‌గా పనిచేశారు. ఇప్పుడు ఆయన కుమారుడు వైఎస్ జగన్ సీఎం ఉండగా రెండోసారి టీటీడీ ఛైర్మన్ పదవిని చేపట్టబోతున్నారు. ఇప్పటి వరకు టీటీడీ ఛైర్మన్ రేసులో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేర్లు కూడా వినిపించాయి. చివరకు భూమనకు పదవి వరించింది.

## విజయవాడ - మచిలీపట్నానికి 6 లైన్ల రహదారి..

### డీపీఆర్ కోసం టెండర్ ఖరారు

అమరావతి, : జాతీయ రహదారి 65 (ఎన్‌హెచ్ 65) మహర్దశ పట్టనుంది. మొత్తం నాలుగు రాష్ట్రాల మీదుగా సాగే ఈ ప్రధాన రహదారి విస్తరణకు కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. పూణ నుంచి మచిలీపట్నం వరకు హైదరాబాద్ – విజయవాడ మీదుగా ఉన్న ఈ రహదారిని ఇప్పటికే కొంతవరకు 6 లైన్ల రహదారిగా నిర్మితమై ఉంది. అయితే విజయవాడ నుంచి బందరు వరకు నాలుగు వరసలు రహదారిగానే ప్రస్తుతం ఉన్న నేషనల్ హైవేను ఆరు వరుసల



రహదారిగా తీర్చి దిద్దేందుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే బందరు పోర్టు పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ కొత్త నిర్మాణానికి ఎన్‌హెచ్ఏఐ చేసిన ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం అనుమతిచ్చింది. బందరు పోర్టు పనులు మొదలైన నాటి నుంచి ఈ రహదారి మరింత రద్దీగా మారే అవకాశాలు ఉన్న నేపథ్యంలో విస్తరణకు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే ఈ విస్తరణకు సంబంధించి డిటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్)ను తయారు చేసేందుకు ఎన్‌హెచ్ఏఐ టెండర్లను కూడా ఆహ్వానించి వాటిని పూర్తి చేసింది. కేడీఎం ఇన్‌ఫ్రా అనే సంస్థ డీపీఆర్ తయారి కాంట్రాక్ట్‌ను దక్కించుకుంది. టెండర్ నిబంధనల ప్రకారం ఈ సంస్థ రహదారి విస్తరణ నివేదికను తయారు చేసే పనిలో నిమగ్నమైంది.

# బహుజన ప్రభంజనం..

### పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో వస్తున్న కొత్త రాజకీయ పార్టీ....

### బీసీ ముఖ్యమంత్రే లక్ష్యంగా బహుజన ఏకీకరణ... భవిష్యత్తు మొత్తం బహుజనులదే...

### ఇప్పటికే నూతన పార్టీకి బ్రహ్మరథం పడుతున్న బీసీ,ఎస్ సి, ఎస్ టి,మైనార్టీ, బుద్దిస్ట్ సంఘాలు...

### అడ్వజయిరీ కమిటీ ఛైర్మన్ తట్టి అర్జున్‌రావు

హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): బహుజన రాజ్యాధికారం ఏర్పాటే అంతిమ లక్ష్యంగా బీసీని ముఖ్యమంత్రిని చేయాలనే తలంపుతో ఏర్పాటైన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో త్వరలో వస్తున్న నూతన రాజకీయ పార్టీ కి ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ విషయమై పార్స్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ తట్టి అర్జున్ రావు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో బీసీ,ఎస్ సి, ఎస్ టి,మైనార్టీ, బుద్దిస్ట్ సంఘాలు పార్స్ ఆధ్వర్యంలో వస్తున్న నూతన పార్టీ కి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించాయని అన్నారు. పూలే, అంబేద్కర్ వంటి మహనీయుల ఆశయాలే లక్ష్యాలుగా వస్తున్న ఏకైక పార్టీ ఇదేనని రానున్న ఎన్నికలలో ప్రజలు బ్రహ్మరథం పడతారన్నారు. అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్లు పొందిన ప్రతీ ఒక్కరు అంబేద్కర్ ఆశయాల కోసం ఏర్పాటు అవుతున్న నూతన పార్టీ వెన్నంటే ఉండాలని బహుజనులకు పిలుపునిచ్చారు. అయితే పార్స్ కూడా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో సన్నాహక కమిటీలు ఏర్పాటు చేసుకున్నాయి. రెండ రాష్ట్రాల అభివృద్ధి అన్ని కులాలకు సమన్యాయం, పాలనకు దూరంగా ఉన్న కులాలకు ప్రాతినిధ్యం బీసీని ముఖ్యమంత్రిని చేయడం, స్వతంత్ర భారతదేశంలో ఇప్పటివరకు కేవలం రెండు కులాలకు చెందిన ప్రతినిధులు మాత్రమే ముఖ్యమంత్రి



పదవులు అధిరోహించి పాలిస్తున్నారని దీంతో రాష్ట్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ,ఓసి కులాలతో పాటు ఆయా ఉపకులాలు సైతం సుమారు 200 పైగా ఉన్నాయని వీరందరికీ చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించడమే లక్ష్యం గా పార్స్ ముందుకు సాగుతుందని అన్నారు. నేటి వరకు కేవలం రెండు కులాల వారికే ముఖ్యమంత్రి పదవులు దక్కాయని, అలా కాకుండా బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రతినిధిని ముఖ్యమంత్రిని చేయాలనే ఆశయంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ముందుకు సాగుతుందన్నారు. బహుజనుల ప్రభంజనం మొదలైందని, బహుజనులను చట్ట సభల మెట్లు ఎక్కించేంత వరకు పార్స్ పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు.



# రాజ్యమే హింసను ప్రోత్సహిస్తుంది

## ఉపా రద్దు పోరాట కమిటీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆచార్య హరగోపాల్



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ప్రభుత్వాలే పెద్ద ఎత్తున రాజ్య హింసను తీవ్రంగా ప్రోత్సహిస్తున్నాయని పౌర హక్కుల సంఘం నాయకులు ఆచార్య హరగోపాల్ ఆరోపించారు. ఉపా రద్దు పోరాట కమిటీ ఆధ్వర్యంలో శనివారం గాంధీ నగర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ఆయన ప్రారంభోపన్యాసం చేశారు.రాజ్యమే హింస చేయడం ముఖ్యంగా గోద్రాలో నరమేధం సృష్టించి ప్రధాన మంత్రి అయ్యాక దేశంలో మత,జాతి అల్లర్ల ద్వారా మారణకాండని మోడీ సాగిస్తున్నాడని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.తాజాగా మణిపూర్ లో జాతి,మత విద్వేషాలు రెచ్చగొట్టి మోడీ ప్రభుత్వమే యధేచ్ఛగా మారణ కాండ సాగించడం ప్రత్యక్ష ఉదాహరణ అని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కింద ఇటీవల అక్రమ అరెస్టులకు గురై జైల్లో నిర్బంధంలో వున్న కుల నిర్మూలన పోరాట సమితి అధ్యక్షుడు దుడ్డు ప్రభాకర్,ఆర్కే సహచరి శిరీష, న్యాయవాదులు దేవేంద్ర, పద్మ,దేవేందర్ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తాడ్వాయి కేసు కూడా అన్యాయమని తెలిపారు.ప్రశ్నించే గొంతులను నొక్కేస్తున్నదని మోడీ సర్కారును విమర్శించారు. రాజ్యాంగాన్ని మౌలికంగా మార్చే లక్ష్యాన్ని బీజేపీ వ్యూహం వన్నుతున్నదన్నారు. ఫాసిజం వచ్చే క్రమంలో తీవ్ర నిర్బంధం వుంటుందన్నారు. ఉపా చట్టం రద్దు అయ్యేంత వరకు సమరశీల సంఘటిత ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుకా చంద్ర శేఖర్ అధ్యక్షత వహించారు.రౌండ్ టేబుల్ సమావేశంలో విప్లవ రచయితల సంఘం (విరసం) నాయకులు జి. కళ్యాణరావు, అరసవిల్లి కృష్ణ,పౌర హక్కుల సంఘం నాయకులు నంబూరి శ్రీమన్నారాయణ, ఆంజనేయులు, ఐ ఎఫ్ టీ యూ నాయకులు కె.పోలారి, ఎ.రవి చంద్ర, రామకృష్ణ,చైతన్య మహిళా సంఘం నాయకురాలు రాధ,ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు పి.పద్మ,దుడ్డు ప్రభాకర్ జీవిత సహచరి సుగుణ కుమారి,ప్రగతిశీల కార్మిక సమాఖ్య కార్యదర్శి కొండారెడ్డి,కుల నిర్మూలనా పోరాట సమితి నాయకులు కృష్ణ,ప్రజా కళా మండలి నాయకులు కోటి, ఓ పీ డీ ఆర్ నాయకులు హనుమంత రావు, అమరుల బంధు మిత్రుల సంఘం నాయకురాలు అంజమ్మ, పీ డీ ఎం నాయకులు వై.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు నిరంతర అన్వేషిగా వుండాలి: రాయలసీమ ఉద్యమ నేత భూమన్




విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి ఆగష్టు. 5: వెనుకబడిన ప్రాంతాల జర్నలిస్టులకు ఆ ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా నడిపించే బాధ్యత ఎక్కువగా వుంటుందని రాయలసీమ ఉద్యమ నేత భూమన్ పేర్కొన్నారు. సి.ఆర్. మీడియా అకాడమీ ప్రతీ శనివారం జర్నలిజం డిప్లొమా విద్యార్థులకు, వర్కింగ్ జర్నలిస్టులకు నిర్వహించే ఆన్ లైన్ అవగాహన సదస్సులో భాగంగా ఈ శనివారం(5.8.23) " వెనుకబడినప్రాంతాల అభివృద్ధి - జర్నలిస్టుల పాత్ర" అనే అంశం పై ప్రత్యేక ప్రసంగం ఇచ్చారు. ఆప్రాంతంలోని సమస్యలపైన, వనరులపైన సమగ్ర అవగాహన కలిగి వుండాలన్నారు. నిరంతర అన్వేషిగా వుండాలన్నారు. తెలుసుకున్న అంశాలను పదునైన పదాలతో ప్రజలకు హత్తుకునేలా చేర్చి ప్రజాభిప్రాయాన్ని మలచగలగాలని ఆయన అన్నారు.ఏ ప్రాంత అభివృద్ధి కైనా నీళ్ళు అవసరమన్నారు. రాయలసీమ ప్రాంతానికి నీళ్ళ కావాలంటే "పోతిరెడ్డి పాడు" కీలకమని అన్నారు. 11500 క్యుసెక్కుల నీటిని శ్రీశైలం నుంచి మళ్ళించేందుకు ఈ రెగ్యులేటర్ ను నిర్మించారు. శ్రీశైలం నీటిమట్టం 854 అడుగుల ఉన్నప్పుడు మాత్రమే నీటిని వాడుకోవడానికి అనుమతి వుందన్నారు. ఈ సామర్థ్యం 75 వేల క్యుసెక్కులకు పెంచాలని ఉద్యమాలు జరిగాయన్నరు. అయితే, గత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు 69 వ జి.ఒ ద్వారా పోతిరెడ్డి పాడు నుంచి జలాల మళ్ళింపుకు నిర్ణయించిన నీటి మట్టాన్ని 854 నుండి 834 అడుగులకు తగ్గించారన్నారు. ఇందువల్ల 10 వేల క్యుసెక్ లకు మించి నీటి మళ్ళింపు సాధ్యం కాదన్నారు. రాయలసీమ ప్రాంతానికి తీవ్ర నష్టం కలిగించే ఈ జి. ఒ. ను రద్దు చేయాలని తీవ్ర వ్యతిరేకత వెల్లువెత్తినా ఆ జి.ఒ రద్దు చేయలేదన్నారు. ఈ రెగ్యులేటర్ నుంచి 44 వేల క్యుసెక్కుల నీటి మళ్ళింపుకు తెలంగాణ, కోస్తా నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. అదేవిధంగా 6.1 టి.ఎం.సిల నీటిని కండలేరు జలాశయం నుంచి చిత్తూరుకు తెచ్చేందుకు అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి జి.ఒ యిచ్చి 7వేల700 కోట్లు కేటాయించినా అది కార్యరూపం దాల్చలేదని ఆయన పేర్కొన్నారు. ఇలా అనేక పర్యాయాలు రాయలసీమ నీళ్ళ విషయంలో దగాపడిందన్నారు. ఇప్పటికీ ఈ ప్రాంత ప్రజలు బళ్ళారి, బెంగుళూరు ప్రాంతాలకు వలస పోవడం జరుగుతూనేవుందని ఆయన అన్నారు. రెండు గట్లు ఒరుసుతుంటూ ప్రవహించే కృష్ణ, తుంగభద్ర, పెన్న నదులున్నప్పటికీ నీళ్ళ విషయంలో అన్యాయం జరుగుతూనే వుందన్నారు. రాయలసీమ ప్రాంతం ఖనిజ సంపదకు పెట్టింది పేరని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో వున్న బైరటీస్ గనులతో కనీసం 100 సిమెంటు పరిశ్రమలు నెలకొల్పే అవకాశం వుందన్నారు. బైరటీస్ ను పెట్రోలియం ఆయిల్ శుద్ధిలోను, పింగాణీ పరిశ్రమ, టైర్ల తయారీలో వినియోగిస్తారన్నారు. రాయలసీమ ప్రాంతంలో అటువంటి పరిశ్రమల యేర్పాటు చేయడంద్వారా ఇక్కడి వారికి ఉపాధి కల్పించవచ్చని ఆయన అన్నారు. గతంలో స్టాన్ ఫర్డ్ యూనివర్సిటీ యీ ఖనిజాన్ని అంటుకుని "పులలిన్" అనే విలువైన ఖనిజం వుందని నివేదిక ఇచ్చిందన్నారు. ఈ ఖనిజం బంగారం, ప్లాటినం కంటే విలువైనదని నిపుణులు తేల్చారన్నారు. ఎర్ర చందనం వంటి విలువైన వృక్ష సంపద ఈ ప్రాంతం స్వంతం. ఇటువంటి విలువైన సంపదను ఆధునిక పద్దతుల్లో వినియోగించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. ఈ ఆన్ లైన్ అవగాహనా సదస్సుకు కొమ్మినేని శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కోర్సు డైరక్టర్ డాక్టర్ ఎల్.వి.కె. రెడ్డి వక్తలను పరిచయం చేశారు. కంటెంట్ ఎడిటర్ కలమండ శరత్ బాబు సమన్వయ కర్తగా వ్యవహరించారు.

## జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, కోర్ కమిటీ కో-కన్వీనర్, బాపట్ల జిల్లా అధ్యక్షులు శీలం వెంకటేశ్వర్లు**



చీరాల, ఆగస్టు 05, ప్రజాపాలన : ఈనెల ఏడవ తేదీ జాతీయ చేనేత దినోత్సవాన్ని,అత్యంత ఘనంగా నిర్వహించి, చేనేతల ఐక్యతను చాటాలని, జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, కోర్ కమిటీ కో-కన్వీనర్, బాపట్ల జిల్లా అధ్యక్షులు శీలం వెంకటేశ్వర్లు కోరారు. జాతీయ చేనేత దినోత్సవ వేడుకల సన్నాహక సమావేశంలో, జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘ జాతీయ అధ్యక్షులు అవ్వారు మల్లి కార్జున, రాష్ట్ర అధ్యక్షులు నీలూరి రుషింగప్ప, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు శీలం వెంకటేశ్వర్లు, మోడెం నాగరాజు, చింతా నాగేశ్వరరావు, జంజనం తేజావతి తదితరులు మాట్లాడారు. వారు మాట్లాడుతూ, జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘ జాతీయ కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోర్ కమిటీ సభ్యులు, ఆఫీస్ బేరర్లు, 26 జిల్లాలలో ఉన్న జిల్లాల అధ్యక్షులు, జిల్లాల కార్యవర్గ సభ్యు లు, నియోజక వర్గాల కార్యవర్గ, మండల, గ్రామ కమిటీల సభ్యులందరూ, వారి వారి జిల్లాలలో, నియోజక వర్గా లలో, మండల కేంద్రాలలో, గ్రామాలలో, ఈ నెల ఏడో తేది జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపు కోవాలని, జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘ సభ్యుల లో ప్రతి ఒక్కరూ, ఈ వేడుకల్లో పాల్గొని, జయప్రదం చేయాలని ఆదేశాలను జారీ చేశారు.

## అధికారంలోకి రావడానికి ఒక్కటి నిజం చెప్పని ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి రికార్డు సృష్టించారు



నూజివీడు, ఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: అధికారంలోకి రావడానికి ఒక్కటి నిజం చెప్పని ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి రికార్డు సృష్టించారని నియోజవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు యనమదల ఉషారాణి అన్నారు. నూజివీడు పట్టణం 19వ వార్డులో మహాశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు అప్పులు తీసుకొచ్చి సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నామని చెబుతుందని కానీ ప్రజలను అడ్డం పెట్టుకొని ప్రజాధనాన్ని జగన్ రెడ్డి తన అనుచరుల కంపెనీకి దోచిపెడుతున్నారన్నారు. అమ్మఒడి కింద లాప్టాప్ లు ఇచ్చిన ప్రభుత్వ ఆధీనంలో మద్యం దుకాణాలు తెరిచిన మైనింగ్ శాఖలోనూ జగన్ రెడ్డి అనుచరులు అడ్డగోలుగా దోచుకుంటున్నారన్నారు. సంబంధిత అంశాలపై కేంద్ర ప్రభుత్వం సిబిఐ విచారణ చేస్తే వాస్తవాలు బయటపడతాయన్నారు. ఈ జగన్ రెడ్డి ప్రభుత్వానికి కాలం దగ్గర పడిందని వచ్చేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే అన్నారు. ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధిని సమానంగా చేసి చూపగల వ్యక్తి చంద్రబాబు ఒక్కరే అన్నారు. అన్నదాతకు సంవత్సరానికి 20,000 రూపాయలు ఇవ్వడంతోపాటు మహిళా అభివృద్ధికి చంద్రన్న మహాశక్తినీ ప్రకటించారన్నారు. ఇందులో భాగంగా తల్లికి వందనం కింద చదువుకుంటున్న ప్రతి చిన్నారికి 15,000 రూపాయలు అందించడంతోపాటు, దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లను సంవత్సరానికి ఉచితంగా అందిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు రాష్ట్రంలో మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇస్తే చంద్రన్న మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాలాది సుధారాణి, కొమ్మని విజయ, శ్రీరామ్ జై లక్ష్మీ, శీలం పద్మశ్రీ, మోచర్ల స్వర్ణ, ఎండూరి పార్వతి, తుమ్మలపల్లి అశోక్, మండా శ్రీనివాసరావు, పాదం సత్యాన్నారాయణ, దాసరి స్వామి, కొనతం శ్రీనివాసరావు, పంది రామపండు, మోచర్ల నాగరాజు, తులిమెల్లి ఉమమహేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు, పాల్గొన్నారు.

## క్రీడలలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలి: డి.ఎస్.పి ప్రసాదరావు



వేటపాలెం, ఆగష్టు 05, ప్రజాపాలన : కృషి పట్టుదలతో క్రీడలలో రాణించి, క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదగాలని, చీరాల డిఎస్పి ప్రసా దరావు పిలుపునిచ్చారు.వేటపాలెం మండలం, కొత్తపేట పంచాయ తీ పరిధిలోని, ప్రసాద్ నగర్ లో జరుగుతున్న జిల్లాస్థాయి కబడ్డీ పోటీల ప్రారంభోత్సవానికి, చీరాల డిఎస్పి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రసాద్‌రావు మాట్లాడుతూ, యువత చెడు అల వాట్లకు బానిస కాకుండా, మంచి మార్గం ఎన్నుకునే విధంగా, క్రీడలలో మంచి ప్రతిభను కనబరచి, విద్య, ఉపాధి రంగాలలో ఉపయోగ పడే విధంగా కృషి చేయాలని, యువతకు సూచించారు. తొలుత నిర్వాహకులు డిఎస్పి ప్రసాదరావు ను, మర్యాదపూర్వకంగా ఘనంగా సన్మానిం చారు. ఎంపైర్ లుగా ఎన్.రవీంద్రబాబు, బాలగురవయ్య, అచ్చయ్య, శ్రీను, శివ సిసింద్రీ వ్యవహరించిన ఈ పోటీలలో సుమారు 20 టీము లు పాల్గొన్నాయి.కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ హుమయున్ కబీర్, ప్రసాద్ నగర్ యువత, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హోమ్ గార్డ్ ఇంటిలో వ్యభిచారం

దాచేపల్లి ప్రజాపాలన న్యూస్ : పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణం మాచర్ల క్రాస్ రోడ్ వద్ద వ్యవసాయ మార్కెట్ ప్రక్కన వైఎస్సార్ కాలనీలోని హోమ్ గార్డ్ ఇంటిలో విచ్చల విడిగా వ్యభిచార నడుపుతున్నారు అని గురజాల నియోజకవర్గ నాయకులు జేపీ యాదవ్ తెలిపారు. ఈ వ్యభిచార గృహం నడుపుతున్నది దాచేపల్లి పోలీస్ స్టేషన్లో హోం గార్డ్ గా పనిచేస్తున్న సుభాని . తన సొంత ఇంటి లో నే ఈ వ్యభిచార గృహం ప్రజల ఇళ్ల మధ్యలో నడుపుతున్నాడు ఈవిధంగా ఎందుకు చేస్తున్నావు అని ప్రశ్నించిన వారిపైన అమర్యాదగా మాట్లాడుతున్నాడు. పై అధికారులకు నెల నెల మాములు ఇస్తున్నాను. నన్ను ఎవరు ఏమి చేయలేరు .అని దురుసుగా మాట్లాడుతున్నాడు . దీని పై పోలీస్ ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని ఈ వ్యబిచార గృహాలను త్రక్షణమే ఖాళీ చేపించాలని, ఖాళీ చేయించకపోతే సోమవారం స్పందనలో పల్నాడు ఎస్పీకి ఫిర్యాదు చేస్తామన్నారు.

## 10న జాతీయ నులిపురుగుల దినోత్సవం విజయవంతం చేయాలి



బద్వేల్, ప్రజాపాలన ప్రతినిధి: కడప జిల్లా బద్వేల్ లో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అడిషనల్ డిహెచ్ఎంఓ డాక్టర్ ఖాదర్ వలీ డిప్యూటీ డియంహెచ్ ఓ డాక్టర్ చంద్రహాస్ రెడ్డి కోరారు. పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన డాక్టర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. 1 నుండి 19 సంవత్సరాల పిల్లలు కిషోర బాలికలకు ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏఎన్ఎంలు ఆశాలు టీచర్లు అంగన్వాడీ కార్యకర్తలు తప్పకుండా పిల్లలకు ఈ మాత్రలు నమిలి నింగించాలని వారన్నారు. ఈ మాత్రలు వాడటం వలన పిల్లలకు మెరుగైన ఆరోగ్యం వస్తుందన్నారు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చంద్రహాస్ రెడ్డి మాట్లాడుతూ బాలల ఆరోగ్యం బాధ్యత పట్ల ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని కోరారు. ఈ మందుల వలన ఇబ్బందులు కలిగితే 104 కు కాల్ చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటి గారి పల్లి వైద్యాధికారి డాక్టర్లు జోష్ణ స్వర్ణలత, డాక్టర్అప్ తాఫ్,డాక్టర్ సౌమ్య, సీనియర్ అసిస్టెంట్ శారదమ్మ సిహెచ్ఓ చంద్రావతి ,వెంకటమ్మ ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

## అభివృద్ధిపథంలో అక్కాయిపాలెం పంచాయతీ



వేటపాలెం, ఆగష్టు 05, ప్రజాపాలన : అక్కాయిపాలెం పంచాయితీని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దటమే కాకుండా, ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు, విశేష కృషి చేస్తున్న చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ లకు, జీవి తాంతం రుణపడి ఉంటానని, అక్కాయిపాలెం మాజీ సర్పంచ్, సచివాలయ కన్వీనర్ జంగిలి వెంకట రామారావు స్పష్టం చేశారు.నూతనంగా నిర్మిస్తున్న సచివాలయ భవన నిర్మాణపనులను, అధికారులతో కలిసి, మాజీ సర్పంచ్ రామారావు పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రామారావు మాట్లాడుతూ, వేటపాలెం మండల పరిధిలోని తమ పంచాయతీ, అభివృద్ధి పథంలో నడవడానికి, ఎమ్మెల్యే బలరామ్, వైసిపి ఇన్చార్జి వెంకటేష్ ల చొరవే కారణమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా, పంచాయతీ పరిధిలో అన్ని రకాల వసతులు ఏర్పాటు చేసేలా, యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారన్నారు. అభివృద్ధి పనులు చేస్తూనే, పంచాయతీని ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దేందుకు, మరింత మెరుగుపరిచేందుకు, రాజకీయాలకతీతంగా, వారు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. పంచాయతీ ప్రజలందరూ,ఎమ్మెల్యే బలరామ్, వైసిపి ఇన్చార్జి వెంకటేష్లకు రుణపడిఉంటామని, చెబుతుండటం ఎంతోఆనందంగా ఉందన్నారు.ఎంపీడీవో నేతాజీ, స్పెషల్ఆఫీసర్ కాశీ విశ్వనాథ్, సెక్రటరీ పూర్ణిమ తదితర మండలస్థాయి అధికారులు, సచివాలయ అధికారులు సైతం, తమ పంచాయితీ ప్రజల అదృష్టం కొద్దీ, మంచి మన సున్న వారే కావటం సంతోషంగా ఉందన్నారు. పంచాయతీ పరిధిలోని సమస్యలు వారి దృష్టికి వెళ్లిన వెంటనే స్పందించి, తక్షణమే వాటిని పరిష్కరించే విధంగా, చర్యలు చేపట్టే అధికారులు దొరకటం నిజంగానే అదృష్టమన్నారు.ఎమ్మెల్యే బలరామ్, వైసిపి ఇన్చార్జి వెంకటేష్ ల ఆధ్వ ర్యంలో, అధికారుల సహకారంతో, పంచాయతీని ఖచ్చితంగా ఆదర్శప్రాయమైన పంచాయతీగా, తీర్చిదిద్దుతామన్న ఆశాభావాన్ని మాజీ సర్పం చ్ రామారావు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామారావుతో పాటు, అధికారులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా ధనలక్ష్మి శ్రీనివాసన్ నాలుగో ఏడాది వార్షికోత్సవ వేడుకలు

**నమ్మకం,నిజాయితీకి మారు పేరు ధనలక్ష్మి శ్రీనివాసన్ చీట్స్ ..బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసరావు**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగష్టు 5 (ప్రజాపాలన ప్రతినిధి): ధనలక్ష్మి శ్రీనివాసన్ (ఆంధ్ర) నరసరావుపేట బ్రాంచ్ నాల్గోవ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గత నాలుగు ఏళ్ళుగా మా సంస్థ చిట్ ఫండ్ రంగం లో అతి తక్కువ సమయం లో మా సంస్థ విజయ కేతనం ఎగర వేస్తుంది అని మేనేజర్ అన్నారు. బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ రామాంజనేయులు మాట్లాడుతూ. చిట్ ఫండ్ రంగం లో ధనలక్ష్మి శ్రీనివాసన్ సంస్థ నమ్మకమైన సంస్థ అని కస్టమర్లకు మా సంస్థ పై పెట్టుకున్న నమ్మకమే మా విజయానికి పునాది అని ,మధ్య తరగతి వారు నుండి కోట్ల రూపాయల వ్యాపారాలు చేసే వారికి అనుకూలంగా తమ సంస్థ లో అనేక రకాల చీట్స్ అందుబాటులో ఉన్నాయి అని బిడ్ పే బుల్ అధికారి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ విధులు నిరవహిస్తున్న రామయ్య, శీరిష,లక్ష్మి,రవేష్,కోటేశ్వరరావు, కుమార్,అంకమ్మ రావు తదితరలు పాల్గొన్నారు.

## యాంటీ ర్యాగింగ్ న్యాయ అవగాహన సదస్సు



బాపట్ల జిల్లా ప్రజా పాలన 5: స్థానిక బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బాపట్ల మండలం న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ కు సంబంధించిన న్యాయ అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా జడ్జి జి. వాణి విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఒకరితో ఒకరు స్నేహ భావంతో ఉండాలని తెలిపారు. విద్యార్థుల మధ్య పరిచయాలు వారి భవితకు మార్గం చూపేవిగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి. లీలా కృష్ణ, అడ్వకేట్స్:వి. రామారావు, బి. రామ్మూర్తి నాయుడు, వై. భాస్కర్ గౌడ్, డాక్టర్ పి. సందీప్, డాక్టర్. డి. డేవిడ్, సబ్ ఇన్స్పెక్టర్. ఎం. రఫీ, ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసరావు, ప్రొఫెసర్స్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీలో చేరిన కస్తల టీడీపీ కార్యకర్తలు

**కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**



పల్నాడు జిల్లా. అచ్చంపేట. ఆగష్టు 5 (ప్రజా పాలన ప్రతినిధి): అచ్చంపేట మండలంలో వైఎస్సార్సీపీకి రోజురోజుకీ ఆదరణ పెరుగుతోంది. ప్రతిపక్ష టీడీపీ ఉనికిని కోల్పోతోంది. గత నాలుగేళ్లలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, అందుతున్న సంక్షేమం.. ఎంతోమంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్సీపీలో చేరుతున్నారు. అచ్చంపేట మండలం కస్తల ఎస్సీ కాలనీలో టీడీపీకి చెందిన 20 కుటుంబాలు.. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరారు. ఎమ్మెల్యే శ్రీ నంబూరు శంకరరావుగారు స్వయంగా కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. పదేళ్లు ఎమ్మెల్యేగా చేసిన వ్యక్తి కనీసం కార్యకర్తలను కూడా పట్టించుకోలేదన్నారు. కేవలం తమ ఆస్తులు పెంచుకోవడం తప్ప నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. ప్రతిపక్షాలు కలలో కూడా ఊహించలేని అభివృద్ధిని ఈ నాలుగేళ్లలో చేశామన్నారు. మరోసారి తనను ఆదరిస్తే.. పెదకూరపాడు నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్సీపీ జెండా ఎగరేందుకు అందరూ కలిసి కృషి చేయాలని కోరారు. వైఎస్సార్సీపీలో చేరిన వారిలో గుడేటి ప్రభాకరరావు, కస్తల పున్నారావు, చిలుకా దావీదు, కస్తల బుజ్జి, వేమవరపు వెంకట్రావు, వేమవరపు భిక్షాలు, వేమవరపు స్వాతి, కస్తల నాగేంద్రం, కస్తల పూర్ణచంద్రరావు, కస్తల నాగేంద్ర, కస్తల పూర్ణయ్య, కస్తల సుధారాణి, వేమవరపు వందమ్మ, కస్తల మార్త, కస్తల భారతరాజు, కస్తల పూర్ణయ్య, చెరుకూరి వెంకట్రావు తదితరులున్నారు.



## మణిపూర్ ఘటనపై తాసిల్దార్ సుగుణకు వినతి పత్రం అందజేసిన వరసాల



గోకవరం ఆగష్టు 5 ప్రజా పాలన ప్రతినిధి: ఏపీ క్రిస్టియన్ మైనారిటీ ఫైనల్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వరసాల కుమారి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆత్యఅధికంగా మహిళలు దళిత నాయకులు పాల్గొని మణిపూర్ మానవ మృగాలను ఉరితీయాలని మణిపూర్ సీఎం గద్ద దిగాలని నరేంద్ర మోడీ స్పందించాలని ఈ దేశంలో మహిళల కు రక్షణ లేదు నినాదాలు చేసి సుమారుగా దేవి చౌక్ సెంటర్లో రోడ్డుపై బైఠాయించారు గంట సమయం లో ఆర్టీసీ బస్సులతో సహా రాకపోకలు నిలిచిపోయాయి. అక్కడనుండి తాసిల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు . తాసిల్దార్ సుగుణ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వరసాల కుమారి మాట్లాడుతూ స్త్రీలను అగౌరపరిచే ఏ ప్రాంతమైన నాశనం అయిపోతుంది అని మహిళలు కన్నెర చేస్తే మానవ మృగాలకి మరణం తప్పదని హెచ్చరించారు. ఈ మానవ మృగాలలో మాత్రం మార్పు రాలేదని ఈ మానవ మృగాలను వెంటనే శిక్షించాలని కోరారు యానిమేటర్ ప్రమీల మాట్లాడుతూ ఈ దేశంలో మహిళలకు రక్షణ ఉందా మణిపూర్ సీఎం గద్దె దిగాలని దూషులను శిక్షించాలని కోరారు మండల మహిళా అధ్యక్షురాలు తుర్రం సత్యవతి మాట్లాడుతూ భారతదేశంలో మణిపూర్ ఘటనపై నరేంద్ర మోడీ వెంటనే స్పందించాలని లేకపోతే ప్రభుత్వాలు కూలిపోతాయని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వరసాల కుమారి, గాలి ప్రమీల, నాగమణి,వెంకటలక్ష్మి రాయుడు సరోజినీ, కందికట్ల రాజేశ్వరి, బూక సింగర్ అమ్మ, చీరల నాగమణి, గోలి మేరమ్మ,, పెరుమల్ల ధనలక్ష్మి, సామంతుల రాజామణి, దళిత నాయకులు వరసాల ప్రసాద్ , బిజ్జి రాజు, మడికి మైనర్ బాబు, మచ్చ మోహన్,మందపాటి సతీష్ , కొండేటి పాపారావు. తదితరులు పాల్గొన్నారు.

## యూపీఎస్సీ పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి: యూపీఎస్సీ జాయింట్ సెక్రటరీ ముకేశ్ లాల్



విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి ఆగస్టు 5 :- నగరంలో ఆదివారం నిర్వహించబోయే యూపీఎస్సీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు యూపీఎస్సీ జాయింట్ సెక్రటరీ ముఖేష్ లాల్ తెలిపారు. శనివారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో యూపీఎస్సీ పరీక్ష నిర్వహణ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆదివారం ఉదయం గం 10.00 నుంచి 12.00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 2.00 నుంచి 5.00 గంటలు వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. నగరంలో మొత్తం 5 కేంద్రాలలో 1869 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. శ్రీనివాసమూర్తి, అండర్ సెక్రెటరీ ఆర్కే దీక్షిత్, లోకల్ ఇన్స్ ఫెక్షన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభు శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక అభిషేకం,పూజా కార్యక్రమాలు



కడప జిల్లా బద్వేల్, ప్రజాపాలన ప్రతినిధి: నియోజకవర్గం గోపవరం మండలం వల్లేరవారిపల్లె లో వెలిసిన స్వయంభు శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవస్థానంలో, అధిక శ్రావణ మాసం మూడవ శనివారం సందర్భంగా వేకువజాము నుంచి స్వామివారికి ప్రత్యేక అభిషేకం,పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది, తదుపరి నలుమూల నుంచి వచ్చిన భక్తులకు స్వామి,అమ్మ వారు ప్రతేక అలంకరణలో దర్శనం ఇచ్చారు, స్వామివారిని దర్శించుకోవడం వలన మనసుకి ఎంతో ప్రశాంతంగా ఉంటుందని, చీడ పీడలు త్వరగా తొలగిపోతున్నాయని, కోరిన కోరికలు వెంటనే నెరవేరుతున్నాయని తెలియజేశారు తదనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి సహకరించినవారు, బ్రహ్మంగారిమఠం మండలం పలుగురాల పల్లె గ్రామానికి చెందిన సందు బ్రహ్మయ్య ధర్మపత్ని వెంకటలక్ష్మమ్మ ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు,గ్రామ పెద్దలు ప్రజలుపాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆప్ నిత్యవసరాల వితరణ



నూజివీడు, ఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: చాట్రాయి మండలం బూరుగుగూడెం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాళ్లు కోల్పోయిన నిరుపేద కుటుంబానికి చెందిన ఫోటోగ్రాఫర్ గడం నాగబాబు కు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఆధ్వర్యంలో శనివారం నిత్యవసర వస్తువులు వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఆప్ నూజివీడు నియోజకవర్గ ఇన్చార్జి లింగాల సౌజన్య శేఖర్ మాట్లాడుతూ పేదలను, కష్టాలలోని వారిని ఆదుకునేందుకు ఆప్ అన్నివేళలా సిద్ధంగా ఉంటుందన్నారు. కరోనా కష్టకాలంలో సైతం పేదలు, అనారోగ్యవంతులకు వస్త్రాలు, నిత్యవసరాలు, పోషకాహారం పంపిణీ చేసినట్లు చెప్పారు. సమాజంలో మన చుట్టూ ఉండే పేదలు, అన్నార్తులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు. సంపాదనలో కొంత భాగం సామాజిక సేవకు వినియోగించాలనే దృక్పథం అందరిలో అలవర్చుకోవాలని సూచించారు. ఇలాంటి ఆలోచనతో ప్రతి ఒక్కరూ ముందడుగు వేస్తే ఏ ఒక్కరూ తాయిలాలకు ఆశపడరని వివరించారు. ప్రభుత్వాలు అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటుగా సామాజికవేత్తల సేవా దృక్పథం వేగవంతమైన అభివృద్ధికి, ఆసరాకు ఊతమిస్తుందన్నారు. కష్టాలలో ఉన్న వారికి నేనున్నాననే భరోసా 1000 ఏనుగుల బలాన్ని అందిస్తుందని సోదాహరణంగా వివరించారు. పేదల కష్టాలు, కడగండ్లు తీర్చేందుకు అన్నివేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆప్ సభ్యులు, ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఆక్రమాలపై బిజెపి అధ్వర్యంలో పోరాటాలు: మాజీ ఎమ్మెల్సీ మాధవ్



గుడివాడ : రాష్ట్రంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వేతిరక విధనలపై రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి అదేశాల మేరకు ఈ నెల 10న చలో జిల్లా కలెక్టరేట్ల వద్ద పెద్ద ఎత్తున నిరసన తెలుపుతున్నట్లు బిజెపి మాజీ ఎమ్మెల్సీ మాధవ్ తెలిపారు. శనివారం స్థానిక బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు అధ్వర్యంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ నిధులను ఇష్టానుసారంగా మళ్ళించుకుని పంచాయితీల మనుగడను దెబ్బతీసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులను కూడ సొంత నిధులగా జగనన్న పేరుతో ప్రజలను మోసం చేస్తునరన్నారు. 14,15 అర్థిక సంఘం నిధులను పంచాతీయుల ఎకౌంట్ నుండి నుండి రాత్రికి రాత్రే దారిమళ్ళించిందన్నారు. మనరాష్ట్రం ప్రజలపై 9లక్షల కోట్లు భారం వేసిందన్నారు. కేంద్రానికి, కాగ్‌కు ఇచ్చే నివేధికలు తప్పలు చూపిస్తు 4లక్షల కోట్లును చూపిస్తు తప్పుడు నివేధికలను చూపిస్తు, అడిట్ చేయాకుండా అనధికారం కార్పొరేషన్ల పేరుతో 4లక్షల కోట్లు అప్పులు తీసుకుందన్నారు. రాష్ట్రంలో రాజ్యాంగ ఉల్లంఘనలు చేస్తూ, పెద్ద ఎత్తున కేంద్ర నిధులను వైసిపి ప్రభుత్వం దారిమల్లిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ పనిచేస్తుందని గుర్తు చేశారు. మణిపూర్ అల్లర్లు కేవలం రెండు తెగల మధ్య దశాబ్దాలుగా జరుగుతున్న ఘర్షణలే తప్ప మతాల మధ్య కాదన్నారు. త్వరలోనే మణిపూర్‌లో శాంతియుత వాతవరణం నేలకోల్పుతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అక్రమ, అవినీతిని ప్రశ్నించేలా బిజెపి దశల వారి పోరాటంలో భాగంగా రాష్ట్రంలోని పంచాయతీల హక్కుల పరిరక్షణకు ఈనెల 10వ తేదీన చలో కలెక్టరేట్‌ల వద్ద, 15న చలో విజయవాడ కార్యాక్రమలను 5వేల మంది బిజెపి కార్యకర్తలతో పోరాటం చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు రామినేని వెంకటకృష్ణ, రామదేవి, శనంకాయల లీలకుమారి, కపర్తి తదితరులు పాల్గొన్నారు.

## సైకో పాలనలో ఆంధ్రప్రదేశ్ రౌడీ రాజ్యంగా మారింది: ముద్దరబోయిన



నూజివీడు, ఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: సైకో పాలనలో ఆంధ్రప్రదేశ్ రౌడీ రాజ్యంగా మారిందని పెద్దిరెడ్డి రాసి పెట్టుకో వచ్చేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే అప్పుడు నీతి తప్పి రౌడీ మూకలుగా ప్రవర్తించిన వారిని మేము తరిమి తరిమి కొడతామంటూ నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ముద్దబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. ముసునూరు మండలం వలసపల్లి గ్రామంలో శుక్రువారం రాత్రి కాడలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుంగనూరులో చంద్రబాబు పై వైసిపి సైకో కార్యకర్తలు దాడి అమానుష్యమన్నారు. జెడ్ కేటగిరి భద్రత ఉన్న ప్రతిపక్ష నాయకుని పై వైసిపి రౌడీ మూకలు దాడికి దిగడం పూర్తిగా పోలీసుల వైఫల్యమే అన్నారు. సమీప భవిష్యత్తులోనే వైసీపీని తరిమికొడతామన్నారు. పోలీసులు వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ లేకుండా ప్రజలు ఓటు ద్వారా తీర్పు చెబుతారన్న భయంతోనే ఆ పార్టీ ఇటువంటి దుర్మార్గాలకు పాల్పడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి గద్దె రఘు, గోగినేని మధు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 06, ఆగష్టు 2023

## చదువులో ఆఖరునుంచి ఆరోస్థానం!

కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 2021–22 పాఠశాలల పనితీరు గ్రేడింగ్ ప్రకారం–ఆరు కొలమానాల ఆధారంగా– దేశంలోని 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో– వెయ్యి పాయింట్లకుగాను 479.9 పాయింట్లతో తెలంగాణ 31వ స్థానంలో నిలిచింది. అంటే కింది నుంచి ఆరవ స్థానంలో. జిల్లాల వారీగా చూస్తే దేశంలో ఉన్న 738 జిల్లాలలో – తెలంగాణలో ఉన్న 33 జిల్లాలకు 16 జిల్లాలు 500వ స్థానం నుంచి 600 స్థానంలోను, 11 జిల్లాలు 400వ స్థానంలోను, 3 జిల్లాలు 300వ స్థానంలోను, 3 జిల్లాలు 200వ స్థానంలోను నిలిచాయి. సరాసరి చూస్తే మన 33 జిల్లాలు 485వ స్థానంలో ఉన్నట్టు. అంటే దేశంలోని 748 జిల్లాలలో 484 జిల్లాలు మనకన్నా ముందున్నాయి. రాష్ట్ర తలసరి ఆదాయం మూడు లక్షల రూపాయలకు పైనే ఉన్నా, హైటెక్ సిటీ హంగులు, ఐటీ హబ్బులు, ఫ్లై ఓవర్లు, నూతన సెక్రటేరియట్, రీజనల్ రింగురోడ్డు, మెట్రో రైళ్లు... వంటి అభివృద్ధి కార్యక్రమాలు జరిగినా, రాబోయే తరాలకు నాణ్యమైన విద్యను అందించకపోతే రాష్ట్ర పౌరులు గౌరవప్రదమైన జీవనం కొనసాగించలేరు. నాణ్యమైన విద్యే ప్రజల ఆర్థిక పరిపుష్టికి అతిముఖ్యమైన సాధనం. అది అందనప్పుడు ఆ ప్రభావం పడేది విద్యార్థుల మీద మాత్రమే కాదు. ఇది దీర్ఘకాలిక సామాజిక సమస్యలకు దారితీస్తుంది. ఆ వెనుకబాటుతనం తరాలపాటు కొనసాగుతుంది. ఉపాధ్యాయ – విద్యార్థి నిష్పత్తి లేకపోవటం, సరైన వసతులు లేకపోవటం, ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు లేకపోవటం వంటివనేకం నాణ్యమైన విద్య అందకపోవడానికి బలమైన కారణాలుగా ముందుకు వస్తాయి. కానీ ఇవన్నీ ఉన్న పాఠశాల్లో కూడా అభ్యసన ఫలితాలలో పెద్ద తేడా లేదనేది నివేదికల ద్వారా తెలుస్తున్న నిజం. ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య లేదన్న కారణంగా బోలెడు ఫీజులు భరిస్తూ ప్రైవేటు పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థుల సామర్థ్యాల్లో కూడా పెద్దగా తేడా ఏమీ లేదు. అందువల్ల, సమస్యను ఒక 'విద్యా సంక్షోభం'గా గుర్తించినప్పుడే పరిష్కారం దొరుకుతుంది. బడులకు బెంచీలు ఇవ్వడం, సున్నాలు వేయడం, మూత్రశాలలు, ప్రహరీ గోడలు కట్టడం, భోజనం ఏర్పాటు చేయడం, పుస్తకాలు ఉచితంగా పంచడం... ఇవన్నీ అవసరమే. కానీ ఇవి చాలావరకు తలిదండ్రులను సంతోషపెట్టి, కాంట్రాక్టర్లకు లాభాలు చేకూర్చి, స్థానిక నాయకులు ప్రారంభోత్సవాల హడావిడితో వేదికల మీద గొప్పలు చెప్పుకోవడానికే పనికి వస్తున్నాయి. నాణ్యమైన విద్య అందించకపోతే వీటన్నిటి మీద పెట్టిన ఖర్చు అంతా బూడిదలో పోసిన పన్నీరే. అసలే అరకొరగా ఉన్న ఉపాధ్యాయులకు విధులను సక్రమంగా నిర్వహించనివ్వకుండా అనేక బోధనేతర పనులను అప్పజెప్పటం కూడా పిల్లలలో బోధనా సామర్థ్యాలు తగ్గటానికి ముఖ్య కారణం. ప్రతిసారి విద్యా సంవత్సరం ఆరంభంలో నాణ్యమైన విద్యను అందించేందుకు రకరకాల ఆకర్షణీయమైన పేర్లతో విధానాలు తెస్తున్నారు. ఈ విధానాల రూపకల్పనలో ఉపాధ్యాయుల అనుభవాలను, క్షేత్ర స్థాయిలో వారి సమస్యలను పరిగణనలోకి తీసుకోరని, అసలు వారిని సంప్రదించరని వింటూనే ఉంటాం. పై నుంచి ఆదేశాలు వచ్చాయి కాబట్టి అమలు చేయవలసిందే అంటూ ఉపాధ్యాయులపై బలవంతంగా ఈ విధానాలను రుద్దుతారన్న వాదనలు కూడా ఉన్నాయి. కాస్తో కూస్తో చొరవ తీసుకోవాలనుకున్న ఉపాధ్యాయులు సైతం ఇలాంటి వాతావరణం మధ్య ఉత్సాహం చూపించకుండా ఉండిపోయిన సందర్భాలు అనేకం. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను అందించడానికి తమ పాఠశాల స్థాయిలో తగిన ఆలోచనలను వారే చేసుకొని, తమ ప్రణాళికలను తామే రూపొందించుకునే ప్రక్రియ లేకపోవడం కూడా ఒక అవరోధవే. ఉపాధ్యాయుల నుంచి జవాబుదారీతనం కోరుకొనేటప్పుడు అందుకు తగినట్టుగా వారికి మద్దతును కూడా అందివ్వకపోతే పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెరగవు. ఉపాధ్యాయులకు కావలసిన సామగ్రిని అందివ్వాలి. పాఠశాల స్థాయిలో ప్రతి విద్యార్థికి సంబంధించి ప్రణాళికలు రచించే వెసులుబాటు ఇవ్వాలి. క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కోవడానికి విద్యాశాఖ అధికారులు వారికి మద్దతుగా నిలవాలి. పర్యవేక్షణ పేరుతో ఉన్నత అధికారులు బెదిరింపులతో వ్యవస్థను నడిపించాలీ అనుకుంటే అదిసాధ్యపడే పని కాదని గమనించాలి. జవాబుదారీతనాన్ని మాత్రం ఉపాధ్యాయుల మీద నెట్టి తగిన మద్దతును ఇవ్వకుంటే ఫలితాలు ఉండవు. అధికారులు ఏమి ఆశిస్తున్నారో అలాంటి నివేదికలు ఇచ్చి ఊరుకుంటారు ఉపాధ్యాయులు. అందుకే విద్యా లక్ష్యాలు నెరవేరడం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లోంచి బయటపడి విద్యాభివృద్ధిలో ముందంజ వేయాలంటే ఇప్పుడు రాష్ట్రం ఒక విద్యా సంక్షోభంలో ఉన్నదన్న వాస్తవాన్ని ముందుగా ప్రభుత్వం గుర్తించాలి. ఇది కొన్ని సంవత్సరాలుగా పేరుకుపోయి ఉన్న సమస్య. తాత్కాలిక చర్యలతో ఫలితాలు రావు. ఒక విద్యా ఉద్యమ కార్యాచరణకు పూనుకోవాల్సిన తరుణమిది! రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి దగ్గర నుంచి ప్రజాప్రతినిధులంతా సంక్షోభంలో ఉన్న విద్యా వ్యవస్థ రక్షణకు కదలాలి. చదువులపరంగా దేశంలో దాదాపు చివరి వరుసలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరసలో నిలపడానికి సమిష్టిగా కృషి చేయాలి. ఉపాధ్యాయుల నుంచి జవాబుదారీతనం కోరుకొనేటప్పుడు అందుకు తగినట్టుగా వారికి మద్దతును కూడా అందివ్వకపోతే పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెరగవు. క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కోవడానికి విద్యాశాఖ అధికారులు వారికి మద్దతుగా నిలవాలి.

# ప్రమాదంలో ప్రజాస్వామ్యం




దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు పూర్తయింది. ఇటీవలే స్వాతంత్ర్య వజ్రోత్సవాలు కూడా నిర్వహించుకున్నాం. మన దేశానికి అతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా పేరున్నది. కానీ ప్రస్తుతం మన దేశంలో అందుకు భిన్నంగా పాలన సాగుతున్నది. ప్రజాస్వామ్య స్ఫూర్తి పూర్తిగా పలుచబడింది. నాడు ఆంగ్లేయుల పాలనలో అనుభవించిన దారుణ పరిస్థితులే ఇప్పుడూ కనిపిస్తున్నాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశాన్ని అత్యధిక కాలం పాలించింది కాంగ్రెస్, బీజేపీలే. కానీ నేటికీ దేశంలో పెద్ద సంఖ్యలో ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువనే ఉన్నారు. దళితులు, గిరిజనులు, బహుజనులు తమ హక్కుల కోసం పోరాటాలు చేస్తూనే ఉన్నారు. సమగ్ర, సమ్మిళిత అభివృద్ధి ఎందుకు సాధ్యం కాలేదన్నది ఇప్పుడు అందరినీ వేధిస్తున్న ప్రధాన ప్రశ్న. దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన వాళ్లు దేశ పరిస్థితులను మాత్రం మార్చలేకపోయారు. అభివృద్ధిని పూర్తిగా విస్మరించారు. ప్రస్తుతం ఎన్నికలు దగ్గరపడుతుండటంతో ప్రజలను మరోసారి మోసం చేసేందుకు జట్టుకట్టి మరీ జనం ముందుకు వస్తున్నారు. అయితే.. ఈ కూటముల ఎజెండా మాత్రం క్లియర్ కట్‌గా ఉన్నది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని గద్దె దించాలనేది కాంగ్రెస్ కూటమి ఎజెండా. కాంగ్రెస్ కూటమిని అధికారంలోకి రాకుండా అడ్డుకోవడం బీజేపీ కూటమి ఎజెండా. అంతకుమించి ఈ కూటములకు వేరే ఆలోచనలు లేవనేది సుస్పష్టం. దేశాన్ని ఏండ్ల తరబడి పాలిస్తున్న వాళ్లంతా సవ్యంగా చేసి ఉంటే.. వ్యవసాయ ప్రాధాన్య దేశమైన భారత్‌లో ఏకంగా దేశ రాజధానిలో రైతులు ఏడాదికి పైగా రోడ్డుపై ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? 700 మందికి పైగా రైతులు ఎందుకు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది? అంతర్జాతీయ వేదికలపై భారత త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించి దేశ గౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసిన క్రీడాకారులు అదే దేశ రాజధాని నడిబొడ్డున ధర్నాకు ఎందుకు దిగారు? ఇదే గడ్డపై వారిని గొరగొర ఈడ్చుకుంటూ వెళ్లినా పట్టించుకోని పరిస్థితి ఎందుకు వచ్చింది? ఆడబిడ్డలను అందునా మన దేశ గౌరవాన్ని నిలబెట్టిన బిడ్డలను దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ఎంపీ లైంగికంగా వేధించాడని ఆరోపణలు వస్తే ఇప్పటివరకు చర్యలెందుకు తీసుకోలేదు? అన్నీ జవాబు లేని ప్రశ్నలే. అంతర్జాతీయంగా దేశ పరువుకు భంగం కలిగినా ఫర్వాలేదు కానీ తమ ఎంపీ జోలికొస్తే మాత్రం ఊరుకోమన్నట్టుగా దేశాన్ని పాలిస్తున్న పార్టీ వ్యవహరిస్తున్నది. ఇదంతా నిన్నమొన్నటి విషయమైతే, రెండున్నర నెలలుగా మణిపూర్ రావణకాష్టంలా రగులుతున్నది. పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ప్రాణాలు అరచేత పట్టుకుని వేలాది మంది అడవుల్లో తలదాచుకుంటున్నారు. అక్కడ నిత్యం తుపాకుల మోతలే వినిపిస్తున్నాయి. ఇప్పుడు అది మరింత చేయిదాటి పోయింది. ఓ వర్గం మహిళలను మరో వర్గం పురుషులు నగ్నంగా ఊరేగించారు. వారితో అమానుషంగా వ్యవహరించారు. మణిపూర్‌లో, కేంద్రంలో అధికారంలో ఉన్నది కూడా బీజేపీ ప్రభుత్వమే. కానీ చర్యలు మాత్రం శూన్యం. ఆర్మీని కూడా రంగంలోకి దింపామని.. స్వయంగా హోంశాఖ మంత్రి వెళ్లి మణిపూర్‌లో సమీక్ష నిర్వహించారని చెప్పుకొన్నారు. కానీ 70 రోజులవుతున్నా రావణకాష్టం ఆగలేదు. మహిళలపై జరుగుతున్న అకృత్యాలపై మోదీ సర్కారు నోరు మెదపలేదు. చివరికి మహిళలతో అమానవీయంగా వ్యవహరించిన వీడియోలు సోషల్ మీడియాలోకి వచ్చాయి. ఆ తర్వాత గానీ ప్రధాన మీడియా దాన్ని చూపించలేదు. సుప్రీంకోర్టు మందలిస్తే గానీ, కేంద్ర ప్రభుత్వం, దేశ ప్రధాని దీనిపై స్పందించలేదు. అది కూడా పార్లమెంట్ సమావేశాలున్నాయి కాబట్టి.. తప్పనిసరి పరిస్థితుల్లో మణిపూర్‌పై ప్రధానమంత్రి నోరు మెదిపారు. ఆయన మాటలతో పరిస్థితిలో మార్పు వస్తుందనుకోవడం హాస్యాస్పదమే అవుతుంది. మరో జాతీయ పార్టీ కాంగ్రెస్ కూడా దీన్ని తమ రాజకీయాలకు వాడుకున్నది. ఆ పార్టీ నేత రాహుల్‌గాంధీ మణిపూర్ వెళ్లి రెండు రోజులు హడావుడి చేశారు. ఆ తర్వాత మరిచిపోయారు. కానీ అక్కడ పరిస్థితులు మాత్రం అంతకంతకూ దిగజారిపోతూనే ఉన్నాయి. అటు దేశాన్ని పాలిస్తున్న పార్టీ గానీ.. ప్రధాన ప్రతిపక్షంగా చెప్పుకొంటున్న పార్టీ గానీ చేసింది శూన్యం. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం లో ఇన్ని దారుణాలు కండ్లముందే జరుగుతున్నా ఎందుకు ఆపలేకపోతున్నారు? రష్యా–ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపారని ఆ పార్టీ నేతలు జబ్బలు చరుచుకునే వ్యక్తి ఒక రాష్ట్రంలో రగులుతున్న అగ్నిని ఎందుకు ఆర్పలేకపోతున్నారు. 'సబ్ కా సాత్.. సబ్ కా వికాస్' అని చెప్పుకొనే వాళ్లు.. ఓ వర్గానికి కొమ్ముకాస్తున్నారనే ఆరోపణలు వస్తున్నా ఎందుకు స్పందించడం లేదు? అంటే ప్రజల కంటే పార్టీ, రాజకీయాలే ముఖ్యమా? ప్రజా రక్షణ పట్టదా? 70 రోజులకు పైగా ఒక రాష్ట్రం మొత్తం ప్రాణాలు అరచేతిలోపెట్టుకుని బతుకుతున్నదంటే ఇది దేశాన్ని పాలిస్తున్న వారి వైఫల్యం కాదా? అసలు తాను పాలిస్తున్న దేశంలో ఓ రాష్ట్రం అగ్నికి ఆహుతి అవుతున్నదన్న ఆందోళన కూడా ఆయనలో కనిపించదు. చివరికి ఆంతరంగిక భద్రతలోనూ భారత్ విఫలమైందన్న విమర్శలున్నాయి. అయినా అదే దేశ ప్రధాని హోదాలో ఉండి ఒక రాష్ట్రాన్నే కాపాడలేని వ్యక్తి మరోసారి ప్రధాని అయితే జరిగే ఉపద్రవాలను ప్రతి ఒక్కరం ఊహించగలం. కాపాడాల్సిన వాళ్లే మంటలను రగల్చడం విధానంగా మలచుకున్నప్పుడు దేశాన్ని కాపాడేందుకు ఓ ప్రజానాయకుడు కావాలి. అధికారం కాదు. ప్రజా సంక్షేమం ముఖ్యం. కుల, మత, వర్గ భేదాలు కాదు మనమంతా మనుషులం, మనమంతా భరతమాత బిడ్డలమని భావించే ఒక శక్తి కావాలి.

# మైనారిటీ 'బంధు'వు.. కేసీఆర్



ఇది అక్షరాలా నిజం. మన దేశంలో కూడా ప్రస్తుతం ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయి. దీంతో మన సర్వమత సమాదరణ సంస్కృతి ప్రమాదంలో పడింది. వాస్తవానికి భారతదేశం లౌకిక, ప్రజాస్వామిక గణతంత్ర దేశం. భారత రాజ్యాంగం కులం, మతం, లింగభేదాల ఆధారంగా ఎలాంటి వివక్ష ఉండదని హామీ ఇస్తున్నది. కానీ, దేశంలో నేడు దీనికి విరుద్ధంగా జరుగుతున్నది. తొమ్మిదేండ్ల కిందట ప్రధానిగా నరేంద్ర మోదీ గద్దెనెక్కిన సందర్భంగా పార్లమెంటులో మాట్లాడుతూ.. 'మన దేశ గత చరిత్ర అంతా బానిసత్వంలో మునిగిపోయిందని, వందల ఏండ్ల బానిస మనస్తత్వం మనలను ఇబ్బంది పెడుతున్నదని విమర్శించారు. కానీ ఇపుడు తమ అసలుసిసలు ఎజెండా ప్రకారవే వ్యవహరిస్తున్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మైనారిటీ వర్గాలపై వివక్ష పెరిగింది. దీంతో వారు అభద్రతను, ఇబ్బందికర పరిస్థితుల ను ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉంటే, తెలంగాణలో మాత్రం బీఆర్ఎస్ ప్రభుత్వం మైనారిటీ వర్గాలకు భరోసానిస్తూ, భిన్న సంస్కృతులను, విభిన్న మత ఆచార సంప్రదాయాలను సమానంగా ఆదరిస్తూ గంగా జమున తహజీబ్‌ను కాపాడుతున్నది. కుల మతాల కతీతంగా పేదరికాన్ని పారదోలాలనే దార్శనికతతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నది. మొదటి నుంచి మైనారిటీల అభివృద్ధి సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వం విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో ఇప్పటికే ఎన్నో పథకాలను అమలుచేస్తూ మైనారిటీల్లోని పేదరికాన్ని, వెనుకబాటును తొలగించేందుకు కృషి కొనసాగిస్తున్నది. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమర్థవంతమైన కార్యాచరణ సత్ఫలితాలను ఇస్తున్నది. ఇటీవల జైనులకు మైనారిటీ కమిషన్‌లో చోటు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని తన చిత్తశుద్ధిని చాటుకున్నది. మైనారిటీ వర్గాలను ఆదరిస్తూ పెద్దపీట వేసిన సీఎం కేసీఆర్ మరో నూతన ఆలోచనకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోని బీసీ వర్గాలకు అందిస్తున్న విధంగానే ముస్లిం, సిక్కు, బౌద్ధ, జైన, పారసీ తదితర మైనారిటీ వర్గాల ప్రజలకు లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని పూర్తి సబ్సిడీతో అందచేయాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో మైనారిటీల ఆర్థిక స్వావలంబన దిశగా దేశానికే ఆదర్శవంతమైన మరో చారిత్రక ఘట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిందని సర్వత్రా హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ ల సంక్షేమానికి, అభివృద్ధికి చేపట్టిన కార్యాచరణ, అమలుచేస్తున్న పథకాలు దేశంలో మరే రాష్ట్రంలో అమలుకావడం లేదు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతర్వాత వారి విద్యా వికాసానికి, వారి సామాజిక, ఆర్థిక ప్రగతికి దోహదం చేసే అనేక పథకాలు, కార్యక్రమాలను తెచ్చి వారిని సంఘంలో ఆత్మగౌరవం, హోదా కలిగిన పౌరులుగా తీర్చిదిద్దే కార్యాచరణను అమలుచేస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం సర్వధర్మ సమ భావనను పాటిస్తూ, ఏ సామాజిక వర్గం పట్ల వివక్ష, విస్మరణ లేకుండా ప్రగతి ఫలాలను అందరికీ అందజేస్తున్నది. తెలంగాణ ఏర్పడక ముందున్న నాటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి ఏడాదికి రూ. 300 కోట్లు కూడా ఖర్చుచేసేది కాదు. కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం పదేండ్ల కాలంలో రూ. 8,581 కోట్లను మైనారిటీల సంక్షేమం కోసం ఖర్చుచేసింది. ఈ ఏడాది బడ్జెట్‌లో మైనారిటీల సంక్షేమానికి రూ. 2,200 కోట్ల నిధులతో ప్రాధాన్యం పెంచింది. మైనారిటీల సంక్షేమానికి ఒక్క సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన బడ్జెట్.. కాంగ్రెస్ పార్టీ పదేండ్లలో కూడా పెట్టలేదంటే.. మైనారిటీ వర్గాల అభ్యున్నతి పట్ల తెలంగాణ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో తేటతెల్లమవుతున్నది. వాస్తవంగా ఈ దేశంలో మైనారిటీ వర్గాల ప్రజలు ఇంకా పేదరికంలోనే మగ్గడానికి దశాబ్దాల తరబడి ఈ దేశాన్ని పాలించిన కాంగ్రెస్, బీజేపీలే కారణమని చెప్పకతప్పదు. కానీ, తెలంగాణ ప్రభుత్వం మాత్రం మైనారిటీల పేదరికాన్ని పారదోలేందుకు ఆర్థిక చేయూతనిచ్చే పథకాలు అమలు చేస్తూనే, వారి విద్యకూ అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నది. ఇందులో భాగంగానే దేశంలోనే అత్యధికం గా మైనారిటీ రెసిడెన్షియల్ స్కూళ్లు ప్రారంభించిన ప్రభుత్వం ఇంగ్లీష్ మీడియంతో పాటు ఉర్దూ మీడియం కూడా అందుబాటులోకి తెచ్చింది. దీంతో మైనారిటీ విద్యార్థులు డాక్టర్లు, ఇంజినీర్లుగా ఎదుగుతున్నారు. ఈ దేశంలో ఉర్దూ మీడియంలో కూడా నీట్ నిర్వహించాలని అడిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కరే అంటే అతిశయోక్తి కాదు. మైనారిటీ వర్గాల ప్రజలకు స్వయం ఉపాధి మార్గాలను పెంపొందించేందుకు మైనారిటీ బంధు పథకాన్ని ప్రారంభించి, బ్యాంకులతో ఎలాంటి సంబంధం లేకుండా ప్రభుత్వమే ఈ ఆర్థికసాయం అందజేయడం గొప్ప విషయం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన క్రిస్టియన్లకు క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా, అర్హులైన ముస్లిం, సిక్కు, బౌద్ధ, జైన, పారసీ మతాల కు మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఈ లక్ష రూపాయల ఉచిత సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్నది. దేశంలో మైనారిటీల సంక్షేమం కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్ మాత్రమే అనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

# అధికార పార్టీ వెన్నులో వణుకు మొదలైంది.. అందుకే ఈ దాడులు



ప్రజాపాలన ప్రతినిధి: పుంగనూరు పర్యటనలో ఉన్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడిపై వైకాపా గుండాలు చేసిన దాడిని కొండపల్లి పురపాలక తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు శనివారం నాడు ఇబ్రహీంపట్నం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. చుట్టకుదురు శ్రీనివాసరావు, పురపాలక అధ్యక్షులు, వైస్ ఛైర్మన్ అభ్యర్థి కామెంట్స్సాగునీటి ప్రాజెక్టుల సందర్శన యుద్ధభేరి కార్యక్రమంలో తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటన, వస్తున్న ప్రజాదరణ చూసి అధికార పార్టీ వెన్నులో వణుకు మొదలైందన్ని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలాగా వైసీపీ గూండాలు వ్యవహరించడంతో పాటు, తెలుగుదేశం కార్యకర్తలపై భౌతిక దాడులకు తెగబడ్డారన్నారు. టీడీపీ నాయకులకు చెందిన పలు వాహనాలను ధ్వంసం చేసి తగలబెట్టారన్నారు. గతంలో కూడా ఇటువంటి దాడులు నందిగామ, ఎర్రగొండపాలెంలో చంద్రబాబుపై జరిగాయని, అయినా పోలీసులు వీటిని అరికట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందారని మండిపడ్డారు. చంద్రబాబు పర్యటనకు తగినంత బందోబస్త్ కల్పించాలని డిమాండ్ చేశారు. వైసీపీ నేతలకు ఓటమి భయం పట్టుకుందని, ఓటమి కళ్ల ముందు కనబడుతోందని, అందుకే అరాచకాలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ఇటీవల కాలంలో ఆర్ 5 జోన్ ఇళ్ల నిర్మాణం, ఇసుక పాలసీ విధనంలో ధర్మాసానం తీర్పులు సర్కార్ కు చెంపపెట్టులాంటిదని ఈ విషయాలు ప్రజలకు తెలియకుండా ఉండేందుకే డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా ఇటువంటి సైకో పనులకు తెగబడ్డారని తీవ్ర ఆరోపణలు చేసారు

కరిమికొండ శ్రీలక్ష్మీ, పురపాలక వైస్ ఛైర్మన్ అభ్యర్థి

మంత్రి పెద్దిరెడ్డి కామెడీకి ఎక్కువ ఫ్యాక్షన్ కు తక్కువ అని మైండ్ పోయి ఈ పనులు చేస్తున్నారని విమర్శించారు. మహిళా శక్తి తలుచుకుంటే నీకు చెప్పు దెబ్బలు ఖాయమని, చంద్రబాబు స్థాయి నీకు అవసరం లేదని, మహిళలే నీ భరతం పడతారని విమర్శించారు. సిగ్గు, శరం లేకుండా ప్రధాన ప్రతిపక్షనేత పర్యటనల్లో దాడులకు తెగబడుతున్నారు. జగన్మోహన్ రెడ్డిని, పెద్దిరెడ్డిని ముందు ఎవరికయినా చూపించాలని హితవు పలికారు. మరోసారి ఇటువంటి సంఘటనలు పునారావృతమైతే పరిస్థితులు చాలా దారుణంగా ఉంటాయని మహిళాలోకం సైకో ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

ధరణికోట విజయలక్ష్మీ, 16వ డివిజన్ కౌన్సిలర్

తెదేపా అధినేతకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ఇటువంటి దాడులకు వైసీపీ గూండాలు తెగబడుతున్నారు. తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలతోనే ఈ సంఘటనలు జరుగుతున్నాయి. ఏపీని ఒక బీహార్ లా తయారు చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఇది చీకటి రోజు. మీ అరాచకాలకు స్వస్తి పలకకపోతే ప్రజలే మీకు చరమగీతం పాడతారు.

మందా మురళీ మోహన్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి

ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి రాజులా ఫీలైపోయి రాజారెడ్డి రాజ్యాంగాన్ని వైయస్ జగన్మోహన్ రెడ్డి అములు చేస్తున్నారని విమర్శించారు. వ్యక్తిగత, భౌతిక దాడులకు ప్రోత్సహించే పార్టీ తెలుగుదేశం పార్టీ కాదని, మెడపై కత్తిపెట్టి జై జగన్ అనమని బెదిరించినా జై తెలుగుదేశం అని ప్రాణాలు వదిలిన చంద్రయ్య స్ఫూర్తి ప్రతి కార్యకర్త గుండెల్లో ఉందని గుర్తు చేసారు. చంద్రబాబు గారు కనుసైగ చేస్తే వైకాపా వారి పరిస్థితి ఏమిటో ఊహకే వదిలేస్తున్నామని హెచ్చరించారు.

ఈ మీడియా సమావేశంలో కౌన్సిలర్లు జల్లి జ్యోతి, పార్టీ నేతలు రావి మణిరాజ్ (ఫణి), మైలా సైదులు, చనువోలు నారాయణరావు, పులి దాసు, కూచిపూడి దిలీప్ కుమార్, బొకినాల బెనర్జీ, బసవ ఉమామహేశ్వరరావు, జమన్ జ్యోతి మోహన్, షేక్ బుడే, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డి నీకు టైం దగ్గర పడింది ..

## ఈ రోజు నుంచి లెక్క పెట్టుకో..వైసీపీ పార్టీ పతనం ప్రారంభమైంది

## చంద్రబాబుపై దాడి అమానుషం – దాడిని ఖండించిన టీడీపీ నేతలు



గొల్లపూడి :ప్రజాపాలన ప్రతినిధి: అన్నమయ్య జిల్లాలో చోటుచేసుకున్న ఘటనపై మైలవరం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు స్పందించాయి. పుంగనూరు పర్యటనలో ఉన్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడిపై వైకాపా వారు చేసిన దాడిని తీవ్రంగా ఖండిరచారు. ఈ మేరకు విజయవాడరూరల్ మండలం గొల్లపూడి గ్రామం 1 సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నేతలంతా చేరుకుని దాడిని ఖండిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైఎస్ఆర్‌సీపీ నాయకులు మరోసారి పుంగనూరులో చంద్రబాబు నాయుడు, టీడీపీ వారిపై దాడులకు తెగబడ్డారన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులే చంద్రబాబు నాయుడు కాన్వాయ్‌పై దాడి చేశారని ఆరోపించారు. ఈ దాడిలో తెలుగుదేశం కార్యకర్తలు అనేకమంది తీవ్ర గాయాలపాలయ్యారని, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రోద్బలంతో టీడీపీ బ్యానర్‌లు, ఫ్లెక్సీలు సైతం తొలగించారని ఆరోపించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలాగా వైసీపీ గూండాలు వ్యవహరించడంతో పాటు, తెలుగుదేశం కార్యకర్తలపై భౌతిక దాడులకు తెగబడ్డారన్నారు. టీడీపీ నాయకులకు చెందిన పలు వాహనాలను ధ్వంసం చేసి తగలబెట్టారన్నారు. గతంలో కూడా ఇటువంటి దాడులు నందిగామ, ఎర్రగొండపాలెంలో చంద్రబాబుపై జరిగాయని, అయినా పోలీసులు వీటిని అరికట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందారని మండిపడ్డారు. చంద్రబాబు పర్యటనకు తగినంత బందోబస్త్ కల్పించాలని డిమాండ్ చేశారు. వైసీపీ నేతలకు ఓటమి భయం పట్టుకుందని, ఓటమి కళ్ల ముందు కనబడుతోందని, అందుకే అరాచకాలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు నర్రా వాసు, సాదనాల వెంకటేశ్వరమ్మ, ప్రసాదరావు, వడ్లమూడి జగన్మోహన్ రావు, గూడపాటి పద్మశేఖర్, చిగురుపాటి నాగరాజు, నూతులపాటి వెంకటేశ్వరరావు (నారద), వడ్లమూడి చలపతిరావు, జాలిపర్తి గోపాలకృష్ణ, కరీముల్లా, నర్రా క్రాంతి, కొమ్మినేని రామారావు, ఇరుగులపాటి దిలీప్ కుమార్, వెంపరాల అమరేశ్వరరావు, కారుమంచి దుర్గారావు, మందా మురళీ మోహన్, గద్దల శివాజీ, సుందర లక్ష్మీ కళ్యాణి, బోయిన సుబ్రహ్మణ్యం, శివపార్వతి, రమ్యకృష్ణ, దేవడిగి రాణి, మహంకాళి ఆదిలక్ష్మీ, షేక్ వలీ, నిమ్మగడ్డ క్రాంతి, చిట్నేని క్రాంతి స్వరూప్, ధారావత్ శ్రీను నాయక్, గూడెల శ్రీనివాసరావు, దాసరి శ్యామ్ శిరీష్, పవన్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చంద్రబాబు మీద దాడులు చేయటం అమానుషం



చిత్తూరు: ప్రజాపాలన ప్రతినిధి: టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు షేక్ తాజుద్దీన్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మీద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కర్రలు, రాళ్లతో దాడులు చేయడం అమానుషం.చిత్తూరు జిల్లాలో శుక్రవారం అల్లర్లు సృష్టించిన వైసీపీ నేతలు శనివారం బంద్ ప్రకటించటం చూస్తే దొంగే దొంగ అన్నట్లుగా ఉంది.చిత్తూరు జిల్లాలో పలు పట్టణాలలో బంద్ సందర్భంగా షాపుల మీద దాడులు చేయడం, బలవంతంగా మూసేఇంచడం సిగ్గుచేటు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను పోలీసులు వైసిపి నాయకుల ప్రేరణతో టిడిపి కార్యకర్తలపై దాడులు చేస్తున్నారు.చంద్రబాబు నాయుడు గారిపై మరియు కార్యకర్తలపై దాడులు జరిగితే సహించి ఊరికినేది లేదు.వైసీపీ నేతలు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ప్రతిపక్షాలపై దాడులు చేయడం మానుకోవాలి. 2024 లో రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వస్తుంది అప్పుడు ఇప్పుడు నేరాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోక తప్పదు.పోలీసులు చట్టపరంగా వ్యవహరించి టిడిపి నాయకుల మీద దాడి చేసిన వైసీపీ కార్యకర్తలు నేతల మీద కేసు నమోదు చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాను.

# అంజుమన్ స్కూల్ విద్యార్థులు క్రీడల్లో మరింత రాణించాలి



ప్రజాపాలన ప్రతినిధి: విధ్యార్థులు క్రీడల పై ఆసక్తి పెంచుకోవాలని ప్రముఖ అంతర్జాతీయ క్రికెట్ క్రీడాకారులు అంబటి రాయుడు అన్నారు. శనివారం మధ్యాహ్నం పొన్నూరు రోడ్డు లోని అంజుమన్ ఇస్లామియా స్కూల్ విధ్యార్థులకు ఆయన క్రీడా సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా పొన్నూరు రోడ్డు లోని అంజుమన్ ఇస్లామియా స్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు నూరి ఫాతిమా అంజుమన్ ఇస్లామియా అధ్యక్షులు అబ్దుల్ కర్నుమా లు అంబటి రాయుడు కి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయనకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంబటి రాయుడు మాట్లాడుతూ గతంలో తాను అంజుమన్ స్కూల్ సందర్శించినప్పుడు ఇక్కడి విధ్యార్థులు క్రీడా సామాగ్రి కావాలని అడిగారని అన్నారు. అన్ని రకాల క్రీడలకు సంభంధించిన కిట్ లను ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. విధ్యార్థులు విద్యార్థి దశ నుండే ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని విద్యతో పాటు క్రీడల పై కూడా ఆసక్తి కలిగించుకుంటే జీవితంలో ఉన్నతంగా రాణించవచ్చని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పు మహిళా నాయకురాలు నూరి ఫాతిమా మాట్లాడుతూ అంబటి రాయుడు గుంటూరు జిల్లాలో పలు రకాల సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. అంజుమన్ ఇస్లామియా అధ్యక్షులు అబ్దుల్ కర్నుమా మాట్లాడుతూ తమ స్కూల్ విద్యార్థులు అంబటి రాయుడు ని ఆదర్శంగా తీసుకోని క్రీడలపై కూడా ఆసక్తి కలిగి ఉండాలని అన్నారు. దీని కోసం విధ్యార్థులకు తమ ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ ఇస్లామియా సెక్రటరి సయ్యద్ అబ్దుల్ సలామ్, డైరెక్టర్ హిదాయతుల్లా కార్పోరేటర్లు ఫర్జనా. సంకూరి శ్రీను, ఇంకా స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిఆర్సి కమిషన్ వెంటనే నియమించండి

1. పిఆర్సి కమిషన్ వెంటనే నియమించండి 2. 30% మధ్యంతర భృతి చెల్లించాలి 3. కాంట్రిబ్యూటరీ పెన్షన్ను రద్దుచేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలులోకి తేవాలి. 4. బకాయి ఉన్న మూడు డీఏలను వెంటనే ప్రకటించాలి. 5. 317 జీవో వల్ల ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించి ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి. 6. ఉద్యోగ ఉపాధ్యాయులకు మరియు పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ బిల్స్ ఆర్థిక శాఖ రిలీజ్ చేయాలి. 7. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడాన్ని తెలంగాణ ఉద్యోగల సంఘము స్వాగతిస్తున్నది. 8. ఆంధ్రప్రదేశ్లో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులను వెంటనే తెలంగాణ రాష్ట్రానికి రప్పించాలి 9. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించి న్యాయవివాదాలను పరిష్కరించడానికి ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలి.

# వాలంటీర్లా? వైసీపీ కార్యకర్తలా?

## పవన్ కల్యాణ్ మరోసారి సంచలన ఆరోపణలు



అమరావతి: ప్రజాపాలన ప్రతినిధి: ఏపీలో పాలనా వ్యవస్థపై మరోసారి సంచలన కామెంట్లు చేశారు జనసేన అధ్యక్షులు పవన్. నిధుల దుర్వినియోగం జరగడమే కాకుండా.. రాజ్యాంగ హక్కులను కాలరాసేలా కొన్ని సమాంతర వ్యవస్థలను తయారు చేస్తున్నారని అంటున్నారాయన. ఇక వాలంటీర్ల గురించి మరోసారి ఆయన చేసిన కామెంట్లు చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్రంలో పంచాయతీలను నిర్వీర్యం చేస్తున్నారనీ.. నిధులు పక్కదారి పట్టిస్తున్నారని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. నిధులను మళ్లించడాన్ని దోపిడీలాగే చూడాలన్నారాయన. అధికారం ఉందని చెప్పి నిధులను దారిమిళ్లిస్తారా అంటూ నిలదీశారు. దీనిపై పెద్ద ఎత్తున ఉద్యమం జరగాలన్నారు. వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి.. పంచాయతీ వ్యవస్థకు పోటీగా నడుపుతున్నారనీ.. వాలంటీర్లు వైసీపీ కార్యకర్తల్లా పనిచేస్తున్నారని ఆరోపించారు. డబ్బులు ఖర్చు పెట్టి, కష్టపడి ఎన్నికల్లో గెలిచిన సర్పంచులకు కనీస హక్కులను కూడా కాలరాస్తున్నారని ఆరోపించారు. అంతే కాకుండా సర్పంచ్‌ల ఏకగ్రీవాన్ని కూడా తప్పుబట్టారాయన. బెదిరింపులు, ఒత్తిడిలతో ఏకగ్రీవం చేసుకుంటున్నారనీ.. ఎన్నికల్లో పోటీ చేసే హక్కుకు భంగం కలిగిస్తున్నారనేది పవన్ అభిప్రాయం. సర్పంచ్‌లకు సంపూర్ణంగా చెక్ పవర్ ఉండేలన్నారు. భవిష్యత్తులో పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం దిశగా జనసేన అడుగు వేస్తుందన్నారు. దీనిపై మేధావులతో మాట్లాడి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామన్నారు జనసేన అధ్యక్షులు పవన్.'ఏపీలో పంచాయతీరాజ్ వ్యవస్థను నాశనం చేశారు. కేరళ పంచాయతీరాజ్ వ్యవస్థపై సమగ్ర అధ్యయనం చేయాలి. గ్రామీణ నిధులు మళ్లింపు డెకాయిట్, దోపిడీగానే చూడాలి. పంచాయతీలకే నిధులు వచ్చేలా కృషి చేస్తాం. దీనిపై పెద్ద ఎత్తున ఉద్యమం జరగాలి. ఈ విషయాన్ని కేంద్ర జాతీయ నాయకత్వం దృష్టికి తీసుకెళ్తాం' అని పవన్ కల్యాణ్ తెలిపారు. కాగా రాజకీయ విమర్శలకు ఏ మాత్రం తావివ్వకుండా హైదరాబాద్ నుంచి తన నివాసాన్ని మంగళగిరికి మార్చుకున్నారు పవన్ కల్యాణ్. మంగళగిరిలో ఉన్న పార్టీ కార్యాలయంలోనే పవన్ కల్యాణ్ ఉండనున్నారు. పార్టీకి ఫుల్‌టైం, సినిమాలకు పార్ట్ టైం అన్నట్టుగా.. జనాలకు సంకేతం పంపారు. ఓన్లీ షూటింగ్ ఉన్నప్పుడు మాత్రమే మంగళగిరి వదిలి వెళ్లాలని నిర్ణయించుకున్న పవన్‌కల్యాణ్, ఇవాళ సర్పంచ్‌లతో భేటీ అయ్యారు. గ్రామస్థాయిలో సమస్యలు, వలంటీర్ల పనితీరును అడిగి తెలుసుకున్నారు పవన్‌కల్యాణ్. మంగళగిరి పార్టీ కార్యాలయంలోనే 5 అంతస్తుల నూతన భవన నిర్మాణం చేపడుతున్నారు. సమస్యలపై పోరాటానికి వీలుగా ప్రజలకు చేరువలోనే ఉంటే బాగుంటుందన్న నిర్ణయానికి ఆయన వచ్చారు పవన్ కళ్యాణ్! గల్ఫ్ ప్రతినిధులతోనూ పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. అవినీతి రహిత రాజకీయాలే తన లక్ష్యమన్న పవన్, ప్రజాస్వామ్యంలో ప్రతీ ఒక్కరి హక్కులను కాపాడేలా చూడాలన్నారు. విదేశాల్లో ఉన్న రూల్ ఆఫ్ లాను ఇక్కడ కూడా తీసుకురావాల్సి ఉందన్నారు.

# అరంగేట్రంలోనే అదరగొట్టిన తెలుగబ్బాయి..

## ఒక్క మ్యాచ్‌తోనే ఆ దిగ్గజాలను వెనక్కునెట్టేసిన తిలక్

వెస్టిండీస్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో తెలుగబ్బాయి తిలక్ వర్మ టీమిండియా తరఫున అరంగేట్రం చేశాడు. అరంగేట్రం మ్యాచ్‌లోనే అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. ఇప్పుడు సరికొత్త రికార్డును కూడా నెలకొల్పాడు. ఈ మ్యాచ్‌లో 4వ స్థానంలో బ్యాటింగ్ చేసిన తిలక్ వర్మ 22 బంతుల్లో 3 భారీ సిక్సర్లు, 2 ఫోర్లతో 39 పరుగులు చేశాడు. అంటే ఈ యువ బ్యాటర్ 177.27 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. తద్వారా తొలి టీ20 మ్యాచ్‌లోనే అత్యుత్తమ స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన టీమిండియా బ్యాటర్‌గా తిలక్ వర్మ నిలిచాడు. గతంలో ఈ రికార్డు ఇషాన్ కిషన్ పేరిట ఉండేది. ఇషాన్ కిషన్ 2021లో ఇంగ్లండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 175.00 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. అంతకుముందు అజింక్యా రహానే, రాహుల్ ద్రవిడ్ కూడా ఈ రికార్డులు నెలకొల్పారు. అజింక్య రహానే 2011లో తన అరంగేట్ర టీ20 మ్యాచ్‌లో ఇంగ్లండ్‌పై 156.41 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇక మిస్టర్ డిపెండబుల్ రాహుల్ ద్రవిడ్ 2011లో ఇంగ్లండ్ తో తొలి టీ20 మ్యాచ్‌లో ఏకంగా 147.61 స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేశాడు. ఇప్పుడు తిలక్ వర్మ తన తొలి మ్యాచ్ లోనే 177.27 స్ట్రైక్ రేట్ బ్యాటింగ్ తో సరికొత్త రికార్డు సృష్టించడం విశేషం.

# విమానాశ్రయంలో నాలుగు నెలల పాటు రాకపోకలపై ఆంక్షలు..




విశాఖ, ఆగస్టు 5: విమానాశ్రయంలో మళ్లీ ఆంక్షలు అమల్లోకి కానున్నాయి. పదేళ్లకోసారి జరిగే నవీకరణ పనుల కోసం 4 నెలల పాటు ఆంక్షలు కొనసాగనున్నాయి. రక్షణ శాఖ ఆధ్వర్యంలోని విశాఖ విమానాశ్రయంలో రన్ వే పునరుద్దరణ పనులు చేపడుతున్నట్టు నేవీ ప్రతిపాదించింది. ఈ మేరకు సర్వీసులను రీ షెడ్యూల్ చేసుకోవాలని సూచించడంతో, ప్రయాణికుల సర్వీసులకు తీవ్ర ప్రభావం పడనుంది. విశాఖపట్నం విమానాశ్రయం భారత రక్షణ శాఖ ఆధ్వర్యంలో నడుస్తుంటుంది. ప్రయాణికుల కోసం ప్రత్యేక విమానాశ్రయం లేదు. రక్షణ శాఖ ఆధ్వర్యంలోని విమానాశ్రయాన్నే పాసింజర్ టెర్మినల్‌గా వాడుతుంటారు. రక్షణ వ్యవస్థకు చెందిన విమానాశ్రయం కావడం, తూర్పు తీర నౌకాదళం చాలా వ్యూహాత్మకమైన ప్రాంతం కావడంతో అనేక ఆంక్షలు ఉంటున్నాయి. పాసింజర్ సర్వీస్ విమానాలకు చాలా తక్కువ స్లాట్స్ కేటాయిస్తుంటారు. ప్రయాణికులకు అవసరమైన సమయాలలో అసలు విమాన సర్వీసులే ఉండవు.తాజాగా విమానాశ్రయంలో రన్ వే రీసర్ఫేసింగ్ పనులు చేపట్టాలని నేవీ నిర్ణయించింది. ఇందుకోసం నవంబరు 15 నుంచి వచ్చే ఏడాది మార్చి 15 వరకు సమయం పడుతుంది. రాత్రి 9 నుంచి ఉదయం 8 వరకు జరిగే పనుల కారణంగా.. ఈ సమయంలో పాసింజర్ సర్వీసులను నిలిపివేయాలని నిర్ణయించింది. ఈ మేరకు బుకింగ్స్ ఆపాలని ఎయిర్ పోర్ట్ అథారిటీకి నేవీ లేఖ రాసింది. ఆ సమయంలో విమానాల రాకపోకలను అనుమతించబోమని %×చీూ% దేగా నిర్వాహకులు, ఎయిర్లైన్స్ సంస్థలకు కూడా తెలియజేశాయి. ఆ మేరకు విమానాల రాకపోకల షెడ్యూల్ మార్చుకోవాలని సూచించాయి. ఆ 11 గంటల్లో సింగపూర్, ఢిల్లీ, కోల్‌కతా, పూణె, బెంగళూరు, హైదరాబాద్ సర్వీసులతో సహా దాదాపు 12 విమాన సర్వీసులు నిలిచిపోనున్నాయి. పదేళ్లకొకసారి ఈ రన్ వే లకు మరమ్మతులు చేస్తారు. పై లేయర్‌ను కొత్తగా నిర్మిస్తారు. ఈ నిర్ణయం వల్ల హైదరాబాద్, బెంగళూరు, కోల్‌కతా, పూణే, ఢిల్లీ లాంటి 12 సర్వీసులపై ప్రభావం పడనుంది. అలాగే సింగపూర్‌కు నడిచే ఇంటర్నేషనల్ ఫ్లైట్ కూడా ఆగిపోనుంది. అయితే రాత్రి 9 గంటల నుంచి కాకుండా రాత్రి 10.30 నుంచి ఉదయం 6.30ల వరకు ఆపితే బాగుంటుందన్న అభిప్రాయం అన్నివర్గాల్లో వ్యక్తమవుతోంది. ఇన్ని ఇబ్బందుల నేపథ్యంలోనే భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కోసం విమాన ప్రయాణీకులు అంతా వేచి చూస్తున్నారు.

# చంద్రబాబు డైరక్షన్‌లోనే పుంగనూరు విధ్వంసకాండ

### రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : పుంగనూరు విధ్వంసానికి మూల కారకులు ప్రతివక్ష నేత చంద్రబాబేనని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. వాంబే కాలనీలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగళుల్లో పథకం ప్రకారమే తెలుగుదేశం నేతలు విధ్వంసం సృష్టించారని మల్లాది విష్ణు ఆరోపించారు. అధికారం కోసం చంద్రబాబు ఎంతకైనా తెగిస్తారని ఈ ఘటనతో మరోసారి రుజువైందన్నారు. ప్రజాక్షేత్రంలో వైఎస్సార్ సీపీని నేరుగా ఎదుర్కోలేక ఇలాంటి దాడులకు పాల్పడుతూ భయానక వాతావరణాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. చివరకు శాంతిభద్రతల పరిరక్షించే పోలీసులపైనే కర్రలతో దాడికి తెగబడి తలలు పగులగొట్టడం, వాహనాలను తగులబెట్టడం దుర్మార్గమైన చర్య అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు ప్రేరేపించిన దాడిలో అనేకమంది పోలీసులు తీవ్రంగా గాయపడటం బాధాకరమన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడూ అధికారులు, ఎమ్మార్వోలపైనా టీడీపీ నేతలు ఇదే విధంగా దాడులకు తెగబడిన సంఘటనలు కోకొల్లలు అని మల్లాది విష్ణు గుర్తుచేశారు. ప్రతిపక్షంలోనూ వీరి చేష్టలు పరాకాష్టకు చేరాయని ఆరోపించారు. పక్కా ప్లాన్ కాకపోతే కార్లలో గన్ లు పెట్టుకుని టీడీపీ నేతలు రావాల్సిన అవసరం ఏముందని మల్లాది విష్ణు ప్రశ్నించారు. ఓ వైపు ఆయనే అల్లర్లు సృష్టిస్తూ.. మరోవైపు తనకు భద్రత కల్పించాలని పార్లమెంట్లో ఎంపీల చేత చంద్రబాబు అడిగించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రాజెక్టుల గురించి మాట్లాడే ధైర్యం లేకే చంద్రబాబు ఇటువంటి కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారని మల్లాది విష్ణు అన్నారు. హింసను ప్రేరేపించే విధంగా ఓ వీధి రౌడీలా ప్రవర్తించారన్నారు. ఓ మాజీ ముఖ్యమంత్రి అయి ఉండి కేబినెట్ మంత్రి గూర్చి ఏవిధంగా మాట్లాడాలో బాబుకు కనీసం తెలియకపోవడం సిగ్గుచేటన్నారు. పార్టీని వీడుతున్న క్యాడర్ ను కాపాడుకునేందుకు ఇంతలా దిగజారి ప్రవర్తించాల్సిన అవసరం లేదన్నారు. చంద్రబాబు మాట్లాడిన మాటలు సభ్యసమాజం సిగ్గుపడేలా ఉన్నాయని మల్లాది విష్ణు అన్నారు. పుంగనూరులో టీడీపీ దమనకాండను పార్టీలకతీతంగా ప్రజాస్వామ్యవాదులందరూ ఖండిస్తుంటే.. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి గారు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు ఉండటం శోచనీయమన్నారు. అధికారమే పరమావధిగా ప్రతిపక్షాలు వ్యవహరిస్తున్నాయని ప్రజల యోగక్షేమాలు వీరికి ఏమాత్రం పట్టడం లేదని నిప్పులు చెరిగారు. మరోవైపు గవర్నర్ వ్యవస్థను రద్దుచేయాలని గతంలో మాట్లాడిన తెలుగుదేశం నేతలు మరలా ఏ ముఖం పెట్టుకుని ఆయనను కలిశారో సమాధానం చెప్పాలని మల్లాది విష్ణు ప్రశ్నించారు. ఏదిఏమైనా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడటం ప్రభుత్వం బాధ్యత అని కచ్చితంగా బాధ్యులపై చర్యలు ఉంటాయని తెలియజేశారు.

## హోంగార్డ్ కత్తి వెంకట్ కి నివాళులర్పించిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ ఆగస్టు 5 ప్రజాపాలన రజనిధి పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కత్తి వికాస్ తండ్రి హెూంగార్డు కత్తి వెంకట్ అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందడంతో స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఆయన భౌతికకాయాన్ని శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ సందర్శించి, నివాళుల ర్పించారుఅనంతరం వారి కుటుంబ సభ్యులను ప రామర్శించారు, ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## సాంఘిక సంక్షేమ హాస్టల్‌కు శాశ్వత భవనాలు నిర్మించాలి

**ధరలకు అనుగుణంగా క్లాస్మెట్ చేయాల్సిన పెంచాలి**
**పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బాబు**




యెమ్మిగనూరు ప్రజపాలన ప్రతినిధి : ఎమ్మిగనూరు పట్టణంలో సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి.డి.ఎస్.యు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మహేంద్ర బాబు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి ర్యాలీగా వెళ్లి ఎంఆర్ఓ కార్యాలయం ముందు నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మహేంద్ర బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ హాస్టళ్ళను మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలం చెందారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా సంక్షేమ హాస్టల్ల పాత భవనాలు పూర్తిగా కూలిపోవడంతో ప్రస్తుతం అద్దె భవనాల్లో విద్యార్థులకు వసతి కల్పిస్తున్నారన్నారు. అలాగే విద్యార్థులకు మెనూ పాటించకుండా వార్డెన్లు విద్యార్థుల పుట్టగొడుతున్నారని వారన్నారు. అదేవిదంగా ప్రస్తుత ధరలకు అనుగుణంగా క్లస్మోటిక్,మెస్ చార్జీలు పెంచాలి డిమాండ్ చేశారు. అలాగే దాదాపు హాస్టల్ ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా ఎస్సి.బిసి హాస్టల్ విద్యార్థులకు పూర్తిగా ట్రంకు పెట్లు, దుప్పట్లు పంపిణీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి హాస్టళ్లకు తక్షణమే సొంత భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ నాయుడు,మహేష్, కాశీం, రఘు, తేజ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొంటూ వారికి భరోసా ఇస్తున్న వైనం



బాపట్ల జిల్లా ప్రజా పాలన 5 : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ చేవట్టిన యువగళం పాదయాత్ర గుంటూరు జిల్లా వినుకొండ నియోజకవర్గంలో సాగుతుండగా నేడు భోజన విరామ సమయంలో క్యాంప్ సైట్ వద్ద లోకేష్ ని కలిసి ఆయనతో పాటు అక్కడ నుండి పాదయాత్రలో పాల్గొని మద్దతు ప్రకటించిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ..

## ప్రాధాన్యత భవనాలు పెండింగ్ పనులను వెంటనే పూర్తి చెయ్యాలి

**"ఆడుదాం ఆంధ్ర" పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా సంబరాలు**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యస్ జవహర్ రెడ్డి**



విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి ఆగష్టు 5: ఆడుదాం ఆంధ్రా కింద గ్రామ, వార్డు, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి లో పోటీలు నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళిక ను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యస్ జవహర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యస్ జవహర్ రెడ్డి విజయవాడ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో హౌసింగ్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, హ్యాండ్లూమ్ డే, వ్యవసాయ అనుబంధ, జగనన్న సురక్ష, జే కే సి , ఆడుదాం ఆంధ్రా లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రాధాన్యత భవనాలు పెండింగ్ పనులను వెంటనే పూర్తి చెయ్యాలన్నారు. హౌసింగ్ కార్యక్రమం కింద స్టేజ్ కన్వర్షన్ పై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని ఆదేశించారు. నా నెల – నా దేశం ("మేరి మిట్టి, మేరా దేశ్") ప్రచారం మన సాంస్కృతిక మూలాలను మరియు జాతీయ గుర్తింపును కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పే విధంగా జిల్లా స్థాయి లో ప్రజా ప్రతినిధులతో కూడిన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. హౌసింగ్ లే అవుట్ లలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసిన చోట సోప్ పిట్స్ నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రీ సర్వేకు సంబంధించి ఫైనల్ ఆర్ వో ఆర్ కింద తహశీల్దార్, జేసీ లాగిన్ లో పెండింగ్ ఉన్న వాటిని సత్వర పరిష్కరించాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు దిశా నిర్దేశం చేసి ప్రాధాన్యత భవనాలు నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలన్నారు. జగనన్న పాల వెల్లువ కింద యూనిట్స్ గ్రౌండ్ చేసిన వివరాలు ఆన్లైన్ వెబ్సైట్ లో అప్లోడ్ చెయ్యడం కోసం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా నుండి కలెక్టర్ డా ఏ మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గడపగడపకు -మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడు ఆగస్టు 5 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని అల్లూరు గ్రామంలో గడపగడపకు –మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారంశాసనస భ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకా లను వివరిస్తూ – ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ము ఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలను కొత్త పుంతలు తొక్కించారని. అందుకు సచివాలయ, వా లంటీర్ల వ్యవస్థ ఉదాహరణగా చెప్పవచ్చన్నారు. ప్రతి పక్ష నేతగా ఉన్న సమయంలో పాదయాత్ర ద్వారా ప్ర జల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్న సీఎం జ గన్ మోహన్ రెడ్డి ఆలోచనల్లోంచి పుట్టిందే సచివాల య, వాలంటీర్ వ్యవస్థలని గుర్తు చేశారు. ప్రజల స మస్యల పరిష్కారం కోసం మండల కేంద్రాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా దేశంలో ఎక్కడా లే నివిధంగా ఈ రెండు వ్యవస్థల ద్వారా పాలను మండ ల స్థాయి నుంచి గ్రామ స్థాయికి తీసుకువచ్చారని కొ నియాడారు. సంక్షేమాభివృద్ధిలో ముఖ్యమంత్రి వైయ స్ జగన్ సరికొత్త అడుగులు వేస్తున్నారని అక్క చెల్లె మ్మల నోట.. జగనన్న మాట ప్రతిధ్వనిస్తుందని జగ నన్న అందిస్తున్న పథకాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నామంటూ మహిళలు తమ ఎదుట ఆ నందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండమోడు గ్రామంలో పర్యటించిన కన్నా లక్ష్మీనారాయణ

**లోకేష్ యువగలం పాదయాత్రలో భాగంగా భారీ బహిరంగ సభకు సన్నాహాలు**



రాజుపాలెం– ప్రజాపాలన :సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ అయినటువంటి కన్నా లక్ష్మీనారాయణ రాజుపాలెం మండలం లో పర్యటించడం జరిగింది. మొదటగా కొండవోడు నుండి పర్యటన కొనసాగించారుకొండమోడులోని టీడీపీ నాయకులు కన్నా అనుచరులు అయినటువంటి వేపూరి రామయ్య నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగ కలవడం జరిగింది. తదుపరి పర్యటనలో భాగంగా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన నాయకులు, కార్యకర్తలు, మరియు అభిమానులతో 9వ తారీఖున నారా లోకేష్(యువ గళం) పాదయాత్ర కు సంబంధించి కార్యక్రమాలు రూట్ మ్యాప్ గురించి దిశ నిర్దేశం చేశారు. అనంతరం చౌటపాపయ్ పాలెం లోని ఆంజనేయస్వామి వారిని సందర్శించుకున్నరు. ఈ కార్యక్రమం లో రాజుపాలెం మండల టీడీపీ అధ్యక్షులు పాలపాటి పెద్దిరాజు,వేపూరి రామయ్య,అంకాళ ప్రభుదాసు గుత్త వెంకట్రావు,పూజల వెంకట కోటయ్య,అంచుల నర్సింహరావు,సానికొమ్ముకోటిరెడ్డి, వర్ల శ్రీను,రాఘవ, కోట జోసెఫ్, వక్కంటి అజయకుమార్, మరియు తదితరులు ఈ కార్యక్రమమం లో పాల్గొన్నారు.

## వైసీపీ నేతలకు ఓటమి భయం పట్టుకుంది: నెట్టెం రఘురాం, శ్రీరాం తాతయ్య





జగ్గయ్యపేట ఆగస్టు 5 ప్రజాపాలన ప్రతినిధి:పుంగ నూరులో టిడిపి అధినేత నారా చంద్రబాబు నా యు డుపర్యటనలో వైసిపి గుండాల రాళ్లదాడిని నిరసిస్తూఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ నెట్టెం రఘురాం టిడిపి జాతీయ కోశాధికారి %ం% మాజీ ఎమ్మె ల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నల్ల బ్యాడ్జీలు ధ రించి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య నివాసం వద్ద నుండి ర్యాలీగా ఎన్టీఆర్ స ర్కిల్ వరకు వెళ్లి ఎ న్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలియ జేశారుఈసందర్భంగారఘురాం తాతయ్యలు మాట్లాడుతూ ఏపీలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. జెడ్ ప్లస్ భద్రత ఉన్న ప్రతిపక్ష నేత రాష్ట్రంలో పర్యటించే పరిస్థితి లేదంటే ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలన్నారు. చంద్రబాబు పర్య టను అడ్డుకునేందుకు అడుగడుగునా ఆటంకాలు సృష్టించారుటీడీపీ కార్యకర్తలపై వైసీపీ నాయకులు దాడి చేస్తుంటే పోలీసులు చూసి చూడనట్లు వ్యవహ రించారు. పోలీసుల తీరు వల్లే ఈరోజు సంఘటన జరిగిందన్నారు. చంద్రబాబు పర్యటనలకు, లోకేష్ పాదయాత్రకి రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పట్టటం తో ముఖ్యమంత్రికి ఓటమి భయం పట్టుకుందన్నారు. వైసిపి అరాచకాలకు తెలుగుదేశం పార్టీ బెదిరే సమ స్య లేదు అన్నారు. ఈ కార్యక్రమంలోనెట్టెం శివరాం, శ్రీరాం చిన్నబాబు,నూకల కుమార్ రాజా,గట్టిడి దు ర్గాప్రసాద్,మేక వెంకటేశ్వర్లు, కట్టా వెంకట నరసింహా రావు, దూబన కోటి బ్రదర్స్, యువరాజ్, కిరణ్, త మ్మిశెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజులను అరికట్టాలి: డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ నూతన కమిటీ



అధోని ప్రజపాలన ప్రతినిధి : ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధనాపురం ఉదయ్ డివిజన్ అధ్యక్షుడు సురేష్ మండల అధ్యక్షుడు హరికృష్ణ మాట్లాడుతూ ఎంతోమంది పేద విద్యార్థులను తల్లిదండ్రులను కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల దందా సంవత్సరం ఎక్కువైపోతుంది. ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఏం మాత్రం పట్టించుకోకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు కొత్త ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ లో బుక్స్ ఫీజు యూనిఫామ్ ఫీజు ట్యూషన్ ఫీజు అంటూ వేలకు వేలు వసూలు చేస్తూ అలాగే ర్యాంకుల పేర్లతో విద్యార్థులకు ఒత్తిడి తీసుకొస్తూ ఈరోజు స్థానిక అధికారులు ఏం మాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు కాబట్టి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఫీజుల దందాను అరికట్టాలని డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేయడానికి సిద్ధం అవుతామని డిఎస్ఎఫ్ నాయకులు తెలియజేయడం జరిగింది. ఇలాగే కొనసాగితే DSF విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు సృష్టిస్తాము అని ఉన్నత అధికారులకు తెలియజేస్తున్నాము ఈ సమావేశంలో డిఎస్ఎఫ్ నాయకులు డివిజన్ ఇంచార్జ్ విష్ణు మండల ఇన్చార్జి పవన్ మహేష్ రఘు యణేష్ తదితరులు పడడం జరిగింది

## వైయస్సార్సీపీలో చేరిన ఇండిపెండెంట్ కౌన్సిలర్

**8వ వార్డు కౌన్సిలర్ ప్రమీల కి పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి అంబటి**



సత్తెనపల్లి :ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలోని 8 వార్డు చెందిన ఇండిపెండెంట్ కౌన్సిలర్ గుజ్జర్లపూడి ప్రమీల వైఎస్ఆర్సిపి లో చేరారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు మంత్రి అంబటి పార్టీ కండువా కప్పి ప్రమీలను సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమీల ఇండిపెండెంట్ గా గెలిచి వైయస్ఆర్సీపీలో చేరటం అభినందనీయ మన్నారు. సొంతకూటికి చేరిందని నేను భావిస్తున్నానని వివరించారు. వార్డులో సమస్యల పరిష్కరించేందుకు మీకు నేను సహకరిస్తానని అంబటి మాట ఇచ్చారుఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, ఏ ఎం సి చైర్మన్ పెండెం బాబురావు, రేపూడి రవితేజ పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు యాసారపు బాబు, సదనం హరి, జొన్నలగడ్డ ఆనంద్, వార్డు నాయకులు, తదితరులున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు ఇవ్వాలి

**మధ్యాహ్న భోజనం పథకాన్ని కొనసాగించాలి**
**రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ (ఆర్వీఎఫ్) డిమాండ్**



యెమ్మిగనూరు ప్రజపాలన ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు ప్రభుత్వమే పంపిణీ చేయకుండా పేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తుందని రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ (ఆర్.వి.ఎఫ్) జిల్లా అధ్యక్షులు పోతలపాడు నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక ఎమ్మిగనూరు లో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పోతులపాడు నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు మారుమూల గ్రామాలనుంచి ఉన్నత చదువుకై పట్టణాలకు రావాలంటే గ్రామాలకు బస్సు సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. కర్నూల్ జిల్లా నిత్యం కరువు విద్యార్థులు వేలకు వేలు పెట్టి కళాశాల ఫీజులు, పుస్తకాలు కొనలేరు కాబట్టి విద్యార్థుల స్థితి గతులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణి చేయాలని, డిమాండ్ చేశారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలి లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నియోజవర్గ కార్యదర్శి రహమతుల్లా, బోయ రామాంజినీ, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## హలో బిసి చలో తిరుపతి..



నంద్యాల ప్రజపాలన ప్రతినిధి : బీసీల హక్కుల కోసం బీసీల ఆర్థిక సామాజిక రాజకీయ అభివృద్ధి కోసం బీసీల రిజర్వేషన్ పితామహుడు బీపీ మండల్ జయంతి సందర్భంగా ఈనెల 7 అనగా సోమవారం ఓబీసీ జాతీయ మహాసభ తిరుపతి పట్టణంలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నిర్వహించబడుతుంది. జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేసి బీసీల ఐక్యతను చాటాలి. ఎందుకంటే రాష్ట్రంలో గాని దేశంలో గాని 60 శాతం ఉన్న బీసీలకు రాజ్యాధికారం లేదంటే ఒకసారి మనము ఏ స్థితిలో ఉన్నాము ఆలోచించుకోవాలి. కాకి పిల్లకు దెబ్బ తగిలితే వేల కాకులు చుట్టుముడతాయి! మరి దేశాన్ని శాసించే జనాభా ఉన్న మనము ఎక్కడ వేసిన గొంగడి అక్కడ లాగానే ఉన్నాము! బూర్జువా పెత్తందారి రాజకీయ పార్టీల కొమ్ము కాస్తూ వారి జెండాలు మోస్తూ వారికి జై కొడుతూ సంక్షేమ పథకాల పేరుతో వారిని బిక్షం ఎత్తుకుంటున్నాం. కానీ ఆ సంక్షేమ పథకాలకు పెట్టే డబ్బు కూడా మనదని మర్చిపోతున్నాం. మన జాతిలో ఉన్న ఒక్కరు అమ్ముడుపోతే జాతీ మొత్తం అమ్ముడుపోయినట్టు ప్రచారం చేసుకుంటూ వారు రాజకీయ క్రీడ ఆడుతున్నారు. అందుకే బీసీ బహుజనలారా ఏకం కావాలి !పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప !అనే నినాదంతో ముందుకు సాగి చట్టసభల్లో రిజర్వేషన్లు మరియు ఓబిసి కుల జనగణ మరియు జనాభా దామాషా ప్రకారం పదవులు జనాభా శాతం బట్టి రిజర్వేషన్ సాధించుకొని రాజ్యాధికారం దిశగా ముందుకు సాగి పూలే, అంబేద్కర్, బీపీ మండల్, ఆశయాలను కొనసాగిద్దామని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులువై నాగ శేషు గారితో పాటు యువజన అధ్యక్షులు దేరంగుల పరమేష్ గారు సోషల్ మీడియా అధ్యక్షులు శ్రీనాథ్ గారు సోషల్ మీడియా టౌన్ అద్యక్షులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి నీ దుష్ట పరిపాలనకు ఇది నిదర్శనం: కాగిత



బంటుమిల్లి : ఆగస్ట్ 05, ప్రజాపాలన :చిత్తూరు జిల్లా పుంగనూరులో చంద్రబాబు పర్యటన సంధర్భంగా పెద్దిరెడ్డి అనుచరులు,వైసీపీ నాయకులు అడ్డుకోవడంపై పెడన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కాగిత కృష్ణప్రసాద్ బంటుమిల్లి అంబేత్కర్ సెంటర్ లో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరు ఎక్కడైనా స్వేచ్ఛగా తిరిగే హక్కు ఉండగా, ఈ వైకాపా ప్రభుత్వం రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తూ సీనియర్ రాజకీయ చరిత్ర కలిగిన నారా చంద్రబాబు నాయుడు పర్యటన అడ్డుకోవడం పిరికి భందల చర్యగా అభివర్ణించిన కాగిత. వైసీపీ శ్రేణులు అరాచకానికి పోలీసులు అండగా నిలవడం దారుణం. రేపు వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే. దీనికి సహకరించిన ప్రతి ఒక్కరూ మూల్యం చెల్లించు కావాల్సి వస్తుందని కాగిత హెచ్చరించారు. రాయలసీమ లో అన్ని ప్రాంతాలకు నీళ్లు ఇవ్వాలన్న ఉద్దేశంతో మొదలుపెట్టిన అన్ని ప్రాజెక్టులను సందర్శించి వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రాజెక్ట్ లను పట్టించు కోవడం లేదు అని వాటిని ప్రపంచానికి చూపేందుకు చంద్రబాబు పర్యటన చేస్తుంటే వైసీపీ వారుఅడ్డుకోవడం దారుణమని కాగిత అన్నారు, తెలుగుదేశం శ్రేణులపై వైకాపాశ్రేణుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాగిత తెలిపారు. పుంగనూరులో పోలీసులు కూడా పెద్దిరెడ్డి కనుసన్నలలో పనిచేస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి మాయని మచ్చని కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. జెడ్ ప్లస్ కేటగిరి కలిగిన చంద్రబాబు పర్యటన ను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు వైసీపీ నాయకులు చంద్రబాబు పై రాళ్ల దాడి చేసిన వారిపైనే కాకుండా మంత్రి పై కూడా నాన్ బైల్ బుల్ కేసు లు నమోదు చేయాలి అని కాగిత కృష్ణప్రసాద్ డిమాండ్ చేశారు..

# వైసీపీ ఎమ్మెల్యే నాతో నగ్న పూజలు చేయించారు..

### యువతి సెల్ఫీ వీడియో కలకలం

### వివాదంలో ఇరుక్కున్న కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

### తనను వేధిస్తున్నారంటూ యువతి సెల్ఫీ వీడియో

### పోలీస్ ఉన్నతాధికారులు స్పందించాలని ఆవేదన





కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి : కర్నూలు వైసీపీ ఎమ్మెల్యే తనను వేధిస్తున్నాడంటూ ఓ యువతి వీడియో విడుదల చేసింది. ఎమ్మెల్యే వేధింపులకు సంబంధించిన సాక్ష్యా ధారాలను ఎస్పీకి పంపుతున్నట్లు సెల్ఫీ వీడియోలో తెలిపింది. ఆయన వేధింపులు తట్టుకోలేక పోతున్నానని, ఆత్మహత్య చేసుకుంటానంటూ యువతి ఆవేదన చెందింది. కర్నూలు వైసీపీ ఎమ్మెల్యే అబ్దుల్ హాఫీజ్ ఖాన్ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. తనను ఎమ్మెల్యే తీవ్రంగా వేధిస్తున్నారని, పోలీసులతో కలిసి కేసులు పెట్టిస్తున్నానిర శోభారాణి అనే యువతి విడుదల చేసిన సెల్ఫీ వీడియో కలకలం సృష్టిస్తోంది. జిల్లా ఎస్పీ తన వీడియోపై స్పందించి ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఆత్మహత్యే శరణ్యం అంటూ యువతి ఆవేదన వ్యక్తం చేసింది. మూడు రోజుల క్రితం కూడా ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, ఓ మహిళ వాట్సాప్ కాల్ మాట్లాడిన వీడియో కలకలం సృష్టించింది. ఈ క్రమంలో ఇప్పుడు మరో యువతి వీడియో రావడం ప్రకంపనలు రేపుతోంది.'నా పేరు శోభ. నేను గతంలో వన్‌టౌన్‌లో ఉండేదాన్ని. ఫ్యాషన్ డిజైనర్‌గా పనిచేస్తున్నా. గతంలో ఎన్నికల్లో నామినేషన్ కూడా వేశాను. ఎమ్మెల్యే తీరుతో గత ఏడాదిగా ఇబ్బంది పడుతున్నారు. వన్‌టౌన్ సీఐ వెంకటరమణ కావాలని ఎమ్మెల్యే చెప్పారని నాపై కేసులు పెడుతున్నారు. దానికి సంబంధించిన వివరాలను ఎస్పీకి పంపిస్తున్నా. రాత్రికి రాత్రి నాపై కేసులు పెడుతున్నారు. ఎలాంటి ఎవిడెన్స్ లేకపోయినా, నేను ఏం తప్పు చేయకపోయినా కేసులు పెట్టి బెదిరిస్తున్నారు. వారి వేధింపులు భరించలేకపోతున్నా.. ఎనిమిది నెలల క్రితం ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు. అప్పట్లో హోంమంత్రికి ఫిర్యాదు చేసి సాక్ష్యాలు కూడా అందించా. రెండు రోజుల క్రితం మరో కేసు ఫైల్ చేశారు. నాపై పలుమార్లు దాడులు, హత్యాయత్నం చేయించారు. అయినా ధైర్యంతో ముందుకెళ్తున్నా' అని వీడియోలో యువతి కన్నీళ్లు పెట్టుకుంది. కేసు నమోదు చేసిన తర్వాత నాకు ఎఫ్ఐఆర్ కాపీలు పంపడం లేదు. ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ అనుచరుడు నాకు వాట్సప్‌లో ఎఫ్ఐఆర్ కాపీలు పంపుతున్నారు. నాకు సంబంధించిన సాక్ష్యాలు లాక్కోవడంతో పాటు బట్టలు లేకుండా నగ్నంగా పూజలు చేయించారు. ఎమ్మెల్యే వేధింపుల వల్ల నాతో పాటు కుటుంబం ఇబ్బందులు పడుతుంది. ఇప్పటికీ ఉన్నతాధికారులు స్పందించకపోతే ఆత్మహత్య చేసుకోవడం తప్ప వేరే దారి లేదు. సీఐ వెంకటరమణ మరిన్ని ఇబ్బందులు పెడుతున్నారు. వీటికి సంబంధించిన ఎవిడెన్స్ అన్నీ ఎస్పీకి పంపిస్తున్నా' అని శోభారాణి ఆవేదన వ్యక్తం చేసింది. గా కొద్దిరోజుల క్రితం రూ. 3 కోట్ల ఆర్థిక వ్యవహారానికి సంబంధించి ఎమ్మెల్యేతో మహిళ మాట్లాడిన ఆడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే అందులో తప్పేమీ మాట్లాడలేదని ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ కొట్టిపారేశారు. ఈ క్రమంలో శోభారాణి పేరుతో సెల్ఫీ వీడియో వైరల్ అవుతోంది. అయితే ఈ ఆరోపణలు చేసిన శోభారాణి పేరుతో ఉన్న మహిళ మాత్రం ఇంకా అందుబాటులోకి రాలేదు.

## జగనన్న కాలనీ నిర్మాణాలు వేగవంతం చేయాలి

**వ్యవసాయ సీజన్లో అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి**
**వైద్యాధికారులు అప్రమత్తమవ్వాలి: మండల పరిషత్ సమావేశంలో రాష్ట్ర మంత్రి అంబటి**




సత్తెనపల్లి : ప్రజాపాలన ప్రతినిధి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీల నిర్మాణాలు వేగవంతం చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు ఆదేశించారు. శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ షేక్ యలవర్తిపాటి జైబూన్ బి అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభం అయినందున రైతులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను, సదుపాయాలను చేకూర్చేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. వర్షాలు ప్రారంభం అయిన నేపథ్యంలో సీజనల్ వ్యాధులను ఎదుర్కొనేందుకు వైద్యాధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. జగనన్న సురక్ష కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అద్భుత రీతిలో జరిగిందని, సత్తెనపల్లి మండలంలో కూడా లబ్ధిదారులకు అవసరం అయిన సర్టిఫికెట్స్ ను అందించడం జరిగిందని మంత్రి అంబటి వెల్లడించారు. పౌరసేవలు వేగవంతం గా ప్రజల చెంతకు చేర్చడం లో, సమస్యల పరిష్కారం లో భాగస్వాములు అయిన అధికారులు అందరికీ ఆయన అభినందనలు తెలిపారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం ప్రతి గ్రామంలో ఎస్ డబ్ల్యూపిసి షెడ్ల నిర్వహణను సక్రమంగా చూడాలని కోరారు. ఎంపీపీ జై బూన్ బి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అన్ని సంక్షేమ కార్యక్రమాల ను సమర్థవంతంగా అధికారులు అమలుచేయాలన్నారు. ఎంపిడిఓ జీ వీ సత్యనారాయణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గా జరుగుతున్న అజాదీ కా అమృత్ మహోత్సవ్ ముగింపు కార్యక్రమం, ఈఓపి అండ్ ఆర్ డి దయా సాగర్ మాట్లాడుతూ 15 వ ఆర్థిక సంఘం నిధులను వినియోగం గురించి వారు వివరించారు. వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు తమ శాఖల యొక్క నివేదికలను చదివి వినిపించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పెండెం బాబురావు, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, పలు శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## అప్రజాస్వామీకపాలన సాగిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని తక్షణమే భర్త రఫ్ చేయాలి: కొల్లు, కొనకళ్ల డిమాండ్



మచిలీపట్నం టౌన్: ఆగస్ట్ 05, ప్రజాపాలన ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు గారి పర్యటన సందర్భంగా వైసీపీ గుండాలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై చేసిన దాడికి నిరసనగా మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకల నారాయణరావు గారి ఆధ్వర్యంలో మచిలీపట్నం బస్టాండ్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహం ముందు కాగడాల నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా స్వామిక పరిపాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని తక్షణమే భర్తరఫ్ చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కొల్లు రవీంద్ర డిమాండ్ చేశారు. ఈ అప్రజాస్వామిక ప్రభుత్వానికి శాశ్వత సమాధి కట్టేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారు. పుంగనూరులో తెలుగుదేశం నాయకుల పై దాడి పోలీసుల సహకారంతో జరిగింది. జగన్ కు ఓటమి భయం పట్టుకుంది. అందుకు పోలీసులతో తెలుగుదేశం పార్టీ నాయకులపై దాడులకు పాల్పడుతున్నారు. పులివెందులలో, పుంగనూరు లో ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లెక్కి జగన్ పాలన పై ప్రశ్నిస్తుంటే భరించలేక జగన్మోహన్ రెడ్డి దాడి చేయిస్తున్నాడు. ఇది పూర్తిగా అప్రజా స్వామీకం. దీనికి రాష్ట్ర డీజీపీ, జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ దాడులు జరిగాయని ప్రజలే చెప్పే పరిస్థితి. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తిరగబడితే పుంగనూరులో వైసీపీ పార్టీ కనుచూపు మీద కూడా కనిపించదు. పోలీసులు లేకుండా నీకు చేతనైతే రాజకీయం చేసి చూడు తెలుగుదేశం పవర్ ఏంటో తెలుస్తదిప్రజా తిరుగుబాటు స్పష్టంగా కనిపిస్తోంది అది వైసిపి భవిష్యత్తుకి కంటకంగా మారి తెలుగుదేశం పై కార్యకర్తలపై దాడులకు తెగబడుతున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుల కార్యకర్తల ప్రతి రక్తపు బొట్టుకు మూల్యం చెల్లించుకోక తప్పదు అని కొల్లు రవీంద్ర, కొనకళ్ల నారాయణ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ అష్టలక్ష్మీ దేవాలయంలో అంఖడ సుందరాకాండ పారాయణం



గుడివాడ : గుడివాడ రూరల్ మండలం చినఎరుకపాడులోని శ్రీ అష్టలక్ష్మి దేవాలయ ప్రాంగణంలోని శనివారం శ్రీ మరకత కార్యసిద్ధి హనుమాన్ సన్నిధిలో అఖండ సుందరాకాండ పారాయణ, హోమ పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు పర్యవేక్షణలో నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం, శ్రీరామ పట్టాభిషేక వేడుకల్లో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. లోక కళ్యాణార్థం సుర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు అఖండ సుందరాకాండ పారాయణ సహిత, హోమ పూజలు నిర్వహించినట్లు దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు.

## ప్రజల ఆశీర్వాదంతో శరవేగంగా అభివృద్ధి

**ఎమ్మెల్యే మల్లాది విష్ణు చేతులమీదుగా రూ. 77.17 లక్షల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం**



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గంలో దిగ్విజయంగా కొనసాగుతున్నాయని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. 25 డివిజన్ పరిధిలో రూ. 77.17 లక్షల వ్యయంతో నిర్మించిన రోడ్లను డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ బంకా శకుంతల తో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన నాడు–నేడు ఫోటో ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. చంద్రబాబు హయాంలో డివిజన్ పూర్తిగా కళ తప్పిందని.. కార్పొరేటర్ నుంచి ముఖ్యమంత్రి వరకు అన్ని స్థాయిలలోనూ తెలుగుదేశం ప్రజాప్రతినిధులు ఉన్నప్పటికీ ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మల్లాది విష్ణు విమర్శించారు. రహదారులకై తీసుకొచ్చిన నిధులను సైతం గత పాలకులు పక్కదారి పట్టించారని ఆరోపించారు. దీంతో రోడ్ల నిర్వహణ అధ్వానంగా తయారైందని.. కానీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్ల పునరుద్ధరణ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు పేర్కొన్నారు. టీడీపీ హయాంలో మాదిరిగా కేవలం శంకుస్థాపనలతో సరిపెట్టకుండా.. అనతికాలంలోనే ప్రారంభోత్సవాలు చేసి ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నామన్నారు. చాపరాల వారి వీధి, ఐనవోలు వారి వీధి, మూర్తి వీధి, గార్లపాటి వారి వీధి, ఆంజనేయ స్వామి గుడి వీధులలో పూర్తి చేసుకున్న రహదారులు తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. అలాగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిధులతో కుప్పా వారి వీధి, షేక్ మొహిద్దీన్ వీధి, కాంగ్రెస్ ఆఫీస్ ఎదురు రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించుకోనున్నట్లు తెలిపారు. జానీ వీధి, మసీదు వీధులలో రూ. 15 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచనున్నట్లు వివరించారు. త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని తెలియజేశారు. కనుకనే సుపరిపాలనలో దూసుకుపోతున్న సీఎం జగన్మోహన్ రెడ్డి మరో 25 ఏళ్లు తమ ముఖ్యమంత్రిగా ఉండాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. కార్యక్రమంలో డీఈ(ఇంజనీరింగ్) గురునాథం, ఏఈ వెంకటేష్, నాయకులు బంకా భాస్కర్, బంకా బాబి, రఫీ, అబ్దుల్ నజీర్, నాగేశ్వరరెడ్డి, అలీ అన్సారీ, లక్ష్మణ, యక్కల మారుతి, విద్యావతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వెనిగండ్ల రాము అధ్వర్యంలో రూరల్ మండలంలో ప్రొక్రేన్‌లతో కాల్వపూడిక పనులు



గుడివాడ : గుడివాడ రూరల్ మండల పరిధిలోని మల్లాయపాలెంలో టిడిపి నాయకులు వెనిగండ్ల రాము వితరణతో పంటకాలువ పూడిక తీత పనులకు ప్రొక్రేన్‌లతో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వెనిగండ్ల మాట్లాడుతూ నాలుగేళ్ళుగా మల్లాయపాలెం కాలువలు పూడిక తీయక పోవటంతో రైతుల పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు, ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ వల్లభనేని వెంకటరావు, రైతులు లింగం చిట్టిబాబు, అందుగుల ఏసుపాదం, సర్దార్ బ్యాగ్, షేక్ నూర్అహ్మద్, మహమ్మద్ వలి, అబ్దుల్ ఖాదర్, జానీభాష, హన్ను, అబ్దుల్ అజీమ్, బాబూలా, ఎండి నజీర్, అబ్దుల్ కయుం, తదితరులు పాల్గొన్నారు.




## తొలిసారిగా బాలీవుడ్

# బాద్షా తో జత కట్టనున్న రష్మిక మందన్న



టాలీవుడ్ లో ప్రస్తుతం కెరీర్ పరంగా మంచి సక్సెస్ లతో దూసుకెళ్తున్న యువ కథానాయికల్లో రష్మిక మందన్న కూడా ఒకరు. ప్రస్తుతం పాన్ ఇండియన్ మూవీ పుష్ప 2 తో పాటు రెయిన్ బో, యానిమల్ సినిమాల్లో నటిస్తున్నారు రష్మిక మందన్న. అయితే లేటెస్ట్ బాలీవుడ్ క్రేజీ అప్ డేట్ ప్రకారం అతి త్వరలో బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ తో కలిసి ఆమె తొలిసారిగా జత కట్టనున్నారని తెలుస్తోంది. అయితే అది సినిమా కోసం కాదు వారిద్దరూ కలిసి ప్రముఖ నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిలిమ్స్ వారు నిర్మించనున్న కమర్షియల్ యాడ్ లో నటించనున్నారట. ప్రస్తుతం అట్లీ తెరకెక్కిస్తున్న జవాన్ మూవీలో షారుఖ్ ఖాన్ నటిస్తున్న సంగతి తెలిసిందే. నయనతార హీరోయిన్ గా నటిస్తున్న భారీ మాస్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ జవాన్ సెప్టెంబర్ 7 న గ్రాండ్ గా ఆడియన్స్ ముందుకి రానుంది. కాగా ఇటువంటి మరిన్ని అప్ డేట్స్ కోసం మా సైట్ చూస్తూ ఉండండి.

# హాట్ టాపిక్ గా చరణ్ సాంగ్స్ బడ్జెట్.!




ప్రస్తుతం గ్లోబల్ మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ పాన్ ఇండియా దర్శకుడు శంకర్ తో భారీ చిత్రం “గేమ్ ఛేంజర్” చేస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ చిత్రాన్ని దర్శకుడు శంకర్ తన మార్క్ సాలిడ్ పొలిటికల్ థ్రిల్లర్ గా ఇదివరకు ఉన్న అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో అయితే ప్లాన్ చేస్తున్నారు. దీనితో మరిన్ని అంచనాలు ఉన్న ఈ సెన్సేషనల్ ప్రాజెక్ట్ కి ఇది వరకే సాంగ్స్ కోసం భారీ బడ్జెట్ పెట్టినట్టుగా టాక్ బయటకు వచ్చింది. మరి మామూలు గా శంకర్ సినిమాల్లో ఒక్క సాంగ్స్ కోసమే క్రేజీ బడ్జెట్ ఖర్చు చేస్తారు. అలాగే ఈ సినిమాకి లేటెస్ట్ ఓ ఇంట్రెస్టింగ్ టాక్ వైరల్ గా మారింది. ఈ చిత్రంలో ఇప్పటివరకు తెరకెక్కించిన మొత్తం 5 పాటలకు గాను ఏకంగా 90 కోట్లు మేర ఖర్చు చేశారు అంటూ ఓ మాసివ్ నెంబర్ ఇప్పుడు వైరల్ గా మారింది. దీనితో ఇక ఈ సినిమాలో సాంగ్స్ ఎలా ఉంటాయి అనేది అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే థమన్ కూడా తాను చేస్తున్న అన్ని సినిమాలు వేరు ఈ ఒక్క సినిమా ఆల్బమ్ వేరు అంటూ క్లారిటీ ఇచ్చాడు. ఇక ఈ క్రేజీ ప్రాజెక్ట్ ఎలా ఉంటుందో చూడాలి.

# రవితేజ మాస్ కాంబో.. రిలీజ్ టార్గెట్ ఫిక్స్



మాస్ మహారాజ్ రవితేజ అందరికంటే స్పీడ్ గా సినిమాలు చేసుకుంటూ వెళ్తున్నారు. బ్యాక్ టూ బ్యాక్ రవితేజ నుంచి సినిమాలు వస్తూ ఉన్నాయి. ఈ ఏడాది లో ఇప్పటి వరకు వాల్తేర్ వీరయ్య, రావణాసుర సినిమాలు రిలీజ్ అయ్యాయి. టైగర్ నాగేశ్వరరావు రిలీజ్ కి సిద్ధం అవుతోంది. దసరా బరి లో ఈ మూవీ ప్రేక్షకులని అలరించడానికి వస్తోంది. దీని తర్వాత కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో చేస్తోన్న ఈగల్ సినిమా వచ్చే ఏడాది సంక్రాతికి రిలీజ్ చేయాలని టైం ఫిక్స్ చేసుకున్నారు. ఇప్పుడు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో నాలుగో సినిమాకి రవితేజ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వీరిద్దరి కాంబోలో వచ్చిన మూడు చిత్రాలు బ్లాక్ బస్టర్ హిట్ అయ్యాయి. చివరిగా వచ్చిన క్రాక్ మూవీ రవితేజ కెరియర్ లో హైయెస్ట్ కలెక్షన్స్ సాధించిన చిత్రాల లో ఒకటిగా ఉంది. ఇప్పుడు మరోసారి ఇద్దరు జోడీ కడుతున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మించబోతోంది. ఈ సినిమాకి కూడా యాక్షన్ బ్యాక్ డ్రాప్ లోనే రియల్ ఇన్సిడెంట్స్ బేస్ చేసుకొని ఫిక్షనల్ లైన్ లో గోపీచంద్ మలినేని సిద్ధం చేసుకున్నారు. మే 7 లేదా 17 తేదీలలో మూవీ షూటింగ్ స్టార్ట్ కాబోతోందని తెలుస్తోంది. ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ రవితేజకి జోడీగా ఫైనల్ అయినట్లు టాక్. ఇక షూటింగ్ స్టార్ట్ చేసి రెగ్యులర్ షూట్ కి వెంటనే వెళ్ళబోతున్నారంట. అలాగే 2024 మేలో రిలీజ్ లక్ష్యంగా సినిమాని కంప్లీట్ చేయాలని అనుకుంటున్నారంట. ఈగల్ మూవీ షూటింగ్ కూడా ఇప్పటికే చాలా వరకు కంప్లీట్ అయినట్లు తెలుస్తోంది. త్వరలో ఈ చిత్రానికి సంబంధించి పూర్తి సమాచారం బయటకొచ్చే ఛాన్స్ ఉంది. గోపీచంద్ మైత్రీ మూవీ మేకర్స్ కి ఈ ఏడాది వీరసింహారెడ్డితోసాలిడ్ హిట్ ఇచ్చాడు. ఈ మూవీ సంక్రాతి రేసు లో వచ్చి సూపర్ సక్సెస్ అందుకుంది. అయితే మైత్రీ మూవీ మేకర్స్ లో రవితేజ అమర్ అక్బర్ ఆంటోనీ చేసి డిజాస్టర్ ఇచ్చారు. ఇప్పుడు గోపీచంద్ తో కలిసి సూపర్ హిట్ ఇవ్వడానికి సిద్ధమయ్యారు.

# 100 కోట్ల పాటలకు.. తమన్ ఎలా కొట్టాడో?



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో గేమ్ చేంజర్ మూవీ తెరకెక్కుతోంది. ఆర్ఆర్ఆర్ తర్వాత రామ్ చరణ్ నుంచి రాబోతోన్న పాన్ ఇండియా మూవీ ఇదే కావడం విశేషం. ఇందులో చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. తండ్రి కొడుకులుగా అతని రెండు భిన్నమైన నేపథ్యాల లో కనిపించబోతున్నారు. అంజలి, కియారా అద్వానీ సినిమాలో లీడ్ రోల్ చేస్తున్నారు. శంకర్ సినిమా అంటేనే సాంగ్స్ చాలా రిచ్ గా ఉంటాయనే మాట వినిపిస్తుంది. కంటెంట్ కంటే అందులో సాంగ్స్ కోసం కోట్ల రూపాయిలు శంకర్ ఖర్చు పెడుతూ ఉంటారు. దానికి తగ్గట్లుగానే ఆయన సినిమాల లో సాంగ్స్ మిగిలిన వాటికి భిన్నంగా నిలుస్తూ ఉంటాయి. ఇప్పుడు చెర్రీతో చేస్తోన్న గేమ్ చేంజర్ మూవీకి కూడా అలాగే శంకర్ ప్లాన్ చేస్తున్నారు. ఒక్కో సాంగ్ ఒక్కో డాన్స్ మాస్టర్ కి ఇచ్చారు. జానీ మాస్టర్, ప్రభుదేవా, ప్రేమ్ రక్షిత్, గణేష్ ఆచార్య, బోస్కో మార్టిన్ గేమ్ చేంజర్ కోసం వర్క్ చేశారు. అలాగే మొత్తం సాంగ్స్ కోసమే 100 కోట్ల రూపాయిలు శంకర్ ఖర్చు చేస్తున్నారంట. అద్భుతమైన లొకేషన్స్ తో పాటు, అదిరిపోయే సెట్ వర్క్ కూడా ఈ సాంగ్స్ కోసం వేసినట్లు తెలుస్తోంది. తమన్ గేమ్ చేంజర్ మూవీకి సంగీతం అందిస్తున్నారు. శంకర్ సినిమా అంటే ఇప్పటి వరకు రెహమాన్ పేరు మాత్రమే వినిపించేది. అయితే తెలుగు లో శంకర్ చేస్తోన్న మొదటి చిత్రానికి రెహమాన్ ని కాకుండా తమన్ కి ఛాన్స్ లభించింది. ఈ అవకాశాన్ని తమన్ కరెక్ట్ గా వాడుకొని అతని ఇమాజినేషన్ కి సరిపోయే లెవల్ లో సాంగ్స్ ఇచ్చాడో లేదా అనేది చెర్రీ ఫ్యాన్స్ ఆసక్తిగా గమనిస్తున్నారు. సాంగ్స్ ఇప్పటికే కంపోజ్ అయిపోయాయి. శంకర్ కి కూడా విపరీతంగా కనెక్ట్ అయ్యాయి. కచ్చితంగా తమన్ కెరియర్ లో బెస్ట్ ఆల్బమ్ అవుతుందని చిత్ర యూనిట్ నుంచి వినిపిస్తోంది. రామ్ చరణ్ మంచి డాన్సర్ కాబట్టి అతని ని శంకర్ కూడా పాటల కోసం కరెక్ట్ గా వాడుకునే అవకాశం ఉంది. మరి తెలుగు లో మునుపెన్నడూ లేని విధంగా వంద కోట్ల బడ్జెట్ తో తెరకెక్కు తోన్న సాంగ్స్ ఏ మేరకు ప్రేక్షకుల ని ఎంటర్టైన్ చేస్తాయనేది చూడటానికి మెగా ఫ్యాన్స్ కూడా వెయిట్ చేస్తున్నారు. అలాగే గేమ్ చేంజర్ మూవీ నుంచి ఒక్క సాంగ్ రిలీజ్ చేయాలని కోరుకుంటున్నారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES “D.NO : 3-88, “C/O CHANDRA THEATER,“ GOSALA VILLAGE, “MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151.“MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.